AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 256 | గురువారం 23, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# విపక్ష ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకరం : మోదీ

విపక్ష ఇండియా కూటమికి క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యాధులున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలోని స్రవస్థిలో బుధవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విపక్ష ఇండియా కూటమికి మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి వంటి వ్యాధులున్నాయని, క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన ఈ వ్యాధులు వ్యాప్తి చెందితే దేశమంతటా వ్యాప్తి చెంది నాశనం చేస్తాయని హెచ్చరించారు.

వార్త 2లో

# మెరుగ్గా కొనుగోళ్లు

- ఆనాడు వరికుప్పలపైనే రైతులు ప్రాణాలు వదిలారు
- ఇప్పుడు ధైర్యంగా పంటలు అమ్ముకుంటున్నారు
- సన్న ధాన్యం ప్రోత్సాహం కోసమే 500 బోనస్
- ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోళ్లు లేకుండా రైతులకు మద్దతు
- బిఆర్ఎస్ అబద్దాలు ప్రచారం మానాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, ధాన్యం సేకరణ వేయి పాళ్లునయమని, ఇది తెలంగాణ రైతుల అభిప్రాయం అనివ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసామని, చురుకుగా కొనుగోళ్లు సాగుతున్నాయని అన్నారు. తెలంగాణలో సన్న వడ్ల సాగును పెంచేందుకు 500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించేవారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్న బియాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్ల పెంపు గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసామని, ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎ స్‌ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష చేయిస్తున్నా మన్నారు.

# ఏసిపి ఉమామహేశ్వరరావుకు 14 రోజుల రిమాండ్

## చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ టి.ఎస్.ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. అరెస్టు చేసిన అనంతరం అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం కోర్టులో హాజరు పర్చారు. ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. మంగళవారం తెల్లవారుజామునే హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని ఏసీపీ ఇంటికి చేరుకున్న ఏసీబీ అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని 14 చోట్ల ఏకకాలంలో మరిన్ని బృందాలు సోదాలు జరిపాయి. ఉమామహేశ్వరరావు సోదరుడితోపాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ ఇవి కొనసాగాయి.





# కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న సిఎం రేవంత్

ప్రత్యేక దర్శనం చేయించిన అధికారులు
రంగనాయక మండపంలో వేదాశీర్వచనం
ఇరు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వెల్లడి

వార్త 2లో



# విపక్ష కూటమి అధికారంలోకి వస్తే అగ్నివీర్ రద్దు : రాహుల్ గాంధీ

అగ్నివీర్ స్కీమ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం తాము అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని రద్దు చేస్తామని పునరుద్ఘాటించారు. హరియాణలోని మహేంద్రఘఢ్‌లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనికులను కూలీలుగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు.

వార్త 2లో

# బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

2లో వార్త

ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే
ధాన్యం సేకరణకు కేంద్రం సిద్ధంగా ఉంది
మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి కెటిఆర్ సాయం



**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆక్సిడెంట్‌కు గురైన వ్యక్తిని తన ఎస్కార్ట్ కారులో హాస్పిటల్‌కు తరలించారు. వరంగల్ లేబర్ కాలనీ వద్ద అంజయ్య (55) అనే వ్యక్తి ఆక్సిడెంట్‌కు గురై రోడ్డుపై కిందపడి ఉన్నాడు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచార నిమిత్తం అటుగా నర్సంపేటకు వెళున్న కేటీఆర్ అతన్ని చూసి వెంటనే కారు దిగారు. తన కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ కారులో అత్యవసర చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కు తరలించారు. సకాలంలో స్పందించి బాధితుడికి అండగా నిలిచిన కేటీఆర్‌ను పలువురు ప్రశంసించారు.



# మోడీకి సరితూగే వ్యక్తి దేశంలో లేరు

- అసాధ్యం అనుకున్నవన్నీ సుసాధ్యం చేశారు
- పివోకెను కలుపుకోవడానికి ప్లాన్ సిద్ధం
- రాజ్యసభ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్



ప్రధాని మోడీకి సరితూగే వ్యక్తి దేశంలోనే లేరని బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన నాయకుడు మోదీ అని కొనియాడారు. కాశ్మీర్ లాల్ చౌక్ లో రాహుల్, ప్రియాంక స్వేచ్ఛగా తిరిగేలా చేశారని చెప్పారు. తూటాలతో ఉండే కాశ్మీర్ నేడు లక్షలాది మంది పర్యాటకులతో సందడిగా మారిందంటే దానికి మోదీ కారణమన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోదీ యాక్షన్ ప్లాన్ రెడీ చేశారని చెప్పారు.

వార్త 2లో



2లో వార్త

# చేసిన పనులు చెప్పుకోలేక ఓడాం

## బిఆర్ఎస్ నేత కెటిఆర్

# ఇక మీదట టీజీఎస్ఆర్టీసీ.. టీఎస్ఆర్టీసీ బస్సుకు పేరు మార్పు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

టీఎస్ఆర్టీసీని త్వరలో టీజీఎస్ఆర్టీసీగా మార్చనున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. త్వరలో లోగోలో మార్పులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇక నుంచి బస్సులను టీజీ సిరీస్‌తో రిజిస్ట్రేషన్ చేయించనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నాటి ప్రభుత్వం టీఎస్ ఆర్టీసీగా పేరు మార్చింది. అయితే ఉద్యమం సమయంలో టీజీని తెలంగాణవాదులు, ప్రజలు ఉపయోగించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీఎస్‌ను టీజీగా మార్చుతామని ప్రకటించింది.



# విపక్ష ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకరం : మోదీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

విపక్ష ఇండియా కూటమికి క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యాధులున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలోని శ్రవస్థిలో బుధవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విపక్ష ఇండియా కూటమికి మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి వంటి వ్యాధులున్నాయని, క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన ఈ వ్యాధులు వ్యాప్తి చెందితే దేశమంతటా వ్యాప్తి చెంది నాశనం చేస్తాయని హెచ్చరించారు. మోదీ దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు ఇచ్చారని, ఇప్పుడు ఎస్పీ–కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని అన్నారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించిన ఇండ్లను గుంజుకుని వాటిని తమ ఓటు బ్యాంక్‌కు పంచేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకు పైగా జన్‌ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారని హెచ్చరించారు. మోదీ ప్రతి గామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్ కనెక్షన్లను కట్ చేసి మళ్లీ చీకటిలో ముంచుతాయని అన్నారు. తాను ప్రతి ఇంటికీ నీరందిస్తే ఎస్పీ–కాంగ్రెస్ నేతలు మీ ఇంటి పంపుల నుంచి నీటిని వీరు తీసుకెళ్లే ఘనులని మోదీ ఆరోపించారు. ప్రజల కోసం 60 ఏండ్లుగా ఏమీ చేయని వారు మోదీని నిలువరించేందుకు ఏకమయ్యారని ఎద్దేవా చేశారు. యూపీలో అదే పాత ఫ్లాఫ్ సినిమాతో అదే పాత క్యారెక్టర్లు, పాత డైలాగ్‌లతో ఇద్దరు వారసత్వ నేతలు బయలుదేరారని వారి ప్రయత్నాలు ఫలించబోవని రాహుల్, అఖిలేష్ యాదవ్‌లను ఉద్దేశించి మోదీ పేర్కొన్నారు.

# విపక్ష కూటమి అధికారంలోకి వస్తే అగ్నివీర్ రద్దు : రాహుల్ గాంధీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అగ్నివీర్ స్కీమ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం తాము అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని రద్దు చేస్తామని పునరుద్ఘాటించారు. హరియాణలోని మహేంద్రఘఢ్‌లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనికులను కూలీలుగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నివీర్ స్కీమ్‌ను సైన్యం కోరుకోవడం లేదని, ఈ పథకాన్ని ప్రధాని కార్యాలయం రూపొందించిందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని చెత్తబుట్టలో పడేస్తామని చెప్పారు. హరియాణ రైతులు పొలాల్లో కష్టపడుతున్నారని, కానీ మోదీ ప్రభుత్వం బిలియనీర్లకు సాయం చేసేలా ల్యాండ్ ట్రిబ్యునల్ బిల్‌ను రద్దుచేసి రైతుల హక్కులను కాలరాసిందని ఆరోపించారు. మూడు వ్యవసాయ బిల్లులను తీసుకువచ్చిందని, దీనిపై భారత్ జోడో యాత్రలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మీడియాలో ఎక్కడా కనిపించలేదని అన్నారు. ప్రధాని మోదీ 22 మంది సంపన్నుల రుణాలు మాఫీ చేశారని ఇది రైతులను అవమానించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇక హరియాణలోని మొత్తం పది పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆరో దశలో భాగంగా మే 25న పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో హరియాణలోని మొత్తం పది నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధించింది.

# కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న సిఎం రేవంత్

**ప్రత్యేక దర్శనం చేయించిన అధికారులు**

**రంగనాయక మండపంలో వేదాశీర్వచనం**

**ఇరు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వెల్లడి**

**తిరుమల, అక్షిత ప్రతినిధి :**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారికి మెక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్ద టీటీడీ అధికారి హరీంద్రనాథ్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.రేవంత్ రెడ్డి ఉదయం శ్రీవారికి తన మనవడి పుట్టువెంట్రుకల మెక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో రేవంత్ కుటుంబానికి ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందేశారు.తెలంగాణరాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచెప్పారు.సంప్రదాయ దుస్తులు ధరించి భార్య, కూతురు, మనవడు, అల్లుడితో కలిసి శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైకుంఠ ద్వారం గుండా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకంటే ముందు ఉదయం తన మనవడి పుట్టెవెంటుకలను స్వామి వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంతో మంచి సత్సంబంధాలు కలగి ఉండాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించానని రేవంత్ చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ వంతు సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సైతం సహకరిస్తుందని ప్రకటించారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతో నీటి సమస్యలు తీరాయన్నారు. స్వామివారి ఆశీస్సులతో తెలంగాణతో పాటు.. ఆంధప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలని కోరుకున్నానని సీఎం రేవంత్ చెప్పారు. తిరుమల వెంకన్నను దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తిరుగుపయనం అయ్యారు. తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు. రేణిగుంట నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరారు.

# తరుగులేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి : హరీశ్ రావు

**సిద్దిపేట :అక్షిత ప్రతినిధి :**

తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడ తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కల్లాల్లో పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడింది. తడిసిన వడ్లతో సహా అన్ని వడ్లను కొంటున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందన్నారు. చిన్నకోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచి చూస్తున్నారని చెప్పారు. ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. ధాన్యం రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదని పేర్కొన్నరు. ఒక వేళ కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికి మూడు కిలోలు కోతపెట్టే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

**సన్నాల పేరుతో మోసం..**

తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్న వడ్లు పండిస్తామని, మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం సన్నవడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో 3,38,389 ఎకరాల్లో వరి సాగయింది. 3 లక్షల 29 వేల ఎకరాల్లో దొడ్డు రకం వేశారు. 16 వేల ఎకరాల్లో మాత్రమే సన్నరకం వేశారు.రూపాయికి 95 శాతం దొడ్డువడ్లు పండించే వాళ్లకు బోనస్ ఎగ్గొట్టి , కేవలం ఐదు శాతం సన్నబడ్లు పండించే వాళ్లకు బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తానాల కోసం రైతుల పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి వేచి చూసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంత్రులు కల్లాల్లో తిరిగేవాళ్లు. ఇప్పుడు ఒక్క మంత్రి కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని విమర్శించారు.

# చేసిన పనులు చెప్పకోలేక ఓడాం

**కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు బాధపడుతున్నారు**

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి :**



మా ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు చెప్పుకోలేక.. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి కూడా యువతకు దూరమయ్యాం. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచి కూడా వారికి దూరమయ్యాం. ఇలా చేసింది చెప్పుకోలేక ఓడిపోయామన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్– నల్లగొండ --ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఈ ఎన్నికలతో ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు. తారుమార అయ్యేది లేదు. 6 నెలల క్రితం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కేసీఆర్‌తో సహా అందరం ప్రతి నియోజవర్గంలో పర్యటించాం. దయచేసి మోసపోకండి.. గోసపడుతామని చెప్పాము. కానీ ప్రజలు కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించండి. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించండి. నాకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దస్త్రంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి 2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారు. డిసెంబర్ 9 పోయింది.. మరో పది రోజులు అయితే జూన్ 9 వస్తది. ఆరు నెలలు గడిచిపోతది. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని గ్రాడ్యుయేట్లను కేటీఆర్ కోరారు. రైతు భరోసా 15 వేలు ఇస్తా.. భూయజమాలకు కాదు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తానని రేవంత్ నమ్మబలికాడు. రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తానని అన్నాడు. కౌలు రైతులకు రైతు భరోసా రాలేదు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు. రెండోసారి కూడా వాడి చేతిలో మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ పరీక్ష ఫీజు రూ. 20 వేలు చేస్తరని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటుతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గళాన్ని మండలికి పంపించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తా అన్నాడు. 50 వేలతో మెగా డీఎస్సీ అన్నాడు. ఈ రెండు అమలు కాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నారు. అవి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు. లీగల్ సమస్యల వల్ల ఆగిపోయాయి. కేవలం కాగితాలు ఇచ్చి తాను ఇచ్చానని ఊదరగొడుతున్నారు. విచక్షణ కలిగిన విద్యావంతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. సమాజానికి దిక్సూచిగా ఉంటూ, దిశానిర్దేశం చేసేది మీరే.. మీరు కూడా మళ్లీ మోసపోతారా..? లేదా మేల్కొని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి అవకాశం ఇస్తారా..? ఆలోచించుకోవాలి. బీఆర్ఎస్ తరపున రాకేశ్ రెడ్డికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. రాకేశ్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టారని అన్నారు. తెల్లారి లేస్తే బూతులు తిట్టుడు, వెకిలి పనులు చేసుడు కాంగ్రెస్ అభ్యర్థి లక్షణం. దందాలు చేయడం, బెదిరించడం వంటి కేసులు నమోదైనట్లు కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్‌లో ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆడపిల్లల ఫొటోలు మార్ఫింగ్ చేసిన కేసులు, అనుమతి లేకుండా అమ్మాయిల ఫోన్ నంబర్లను ఫేస్‌బుక్‌లో పెట్టిన కేసులు, బ్లాక్ మెయిల్ చేసిన కేసులు.. ఇలా 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. కాబట్టి అభ్యర్థుల గుణగణాలు చూడాలి. మండలిలో వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా ఆలోచించండి. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే నర్సంపేట యువత తరపున రేపు మండలిలో గల్లా పట్టి అడిగే పరిస్థితి మాత్రం ఉంటదని అన్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడా అని ప్రభుత్వాన్ని నిలదీసే వాయిస్ ఉంటది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరు రైతు బిడ్డలుగా, విద్యావంతులుగా మోసాన్ని గ్రహించి ఓటేయకపోతే నష్టపోయేది మీరే. నోటిఫికేషన్లు ఇవ్వకపోయిన పట్టభద్రులు ఓటేశారు అని ప్రభుత్వం అనుకుంటది. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఇవ్వకపోయినా మాకు ఓటేశారు అనుకుంటారు. ఒక్క పరీక్షకు కూడా ఫీజు ఉండదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టెట్ ఫీజు రూ. 400 ఉండే. ఇప్పుడు రూ. 2 వేలు అయింది. మళ్లీ వాళ్లకు ఓటేస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు చేయరా..? ఆలోచించండి. పదేండ్లలో తెలంగాణలో ఎంతో ప్రగతి సాధించాం. కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయి. ఐటీ ఎగుమతులు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

# బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

**ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే**

**ధాన్యం సేకరణకు కేంద్రం సిద్దంగా ఉంది**

**మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో అన్నదాతలను మోసం చేసింది. కేంద్రం అన్ని రకాలుగా వారికి అండగా ఉంది. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాలని కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. గతంలో భారాస, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా, కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్‌యార్డుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొనేందుకు మరో 2 నెలలు పడుతుంది. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బోనస్ ఇచ్చి కొనడానికి మీకు బాధ ఏంటని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణ రైతులను మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుల్ని దగా చేసిందన్నారు. కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పారు? వరికి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని చెప్పి యే ఒకటి కూడా అమలు చేసేలా లేదన్నారు. రైతులను నయవంచన చేసి అధికారం లోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. దేవుడి పేరుతో ఓట్లు పెడుతూ ప్రజలకి మాత్రం పంగనామాలు పెడుతుంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతుందన్నారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు రైతులకు చేయి ఇస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంత ధాన్యం పండిన యే రకం అయినా కేంద్రం కొంటుంది? రైతులకు అండగా కేంద్రం ఉంటుంది? డబ్బులు చెల్లిస్తుందన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది .. దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం మేరకు 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఖరీఫ్ సీజన్ ది రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదన్నారు. రబీలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందం చేసుకుంటే 33 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించింది ఈ ప్రభుత్వం అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తిన ? కొనుగోలు మాత్రం నామ మాత్రంగా నత్తనడకన నడుస్తుంది?రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న కోనుగులు చేసింది 75 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అన్నారు. సోనియమ్మ రాజ్యం అంటే రైతుల కన్నీళ్లు చూడడమా అని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ధాన్యం ఎఫ్‌సిఐకి చేరే వరకు అయ్యే ఖర్చు మొత్తం భరుస్తుంది? రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక్క పైసా కూడా భారం కూడా పడదు? ఇంకా కమిషన్ ఇస్తుంది కేంద్రం? కమిషన్ డబ్బులతో నే ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. దొడ్డు రకం వేస్తే అడ్డుకుంటామని సీఎం అంటున్నారని తెలిపారు. ఇప్పుడు ఎందుకు బోనస్ చెల్లించడం లేదో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. మీ గారెంటీలు గారడీలు కాకుంటే తెలంగాణ ఓట్ల మీద మీకు గౌరవం ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఇప్పుడు కళ్ళాలలో ఉన్న దాన్యం కు బోనస్ చెల్లించి కోనాల్సిందే అని డిమాండ్ చేశారు. ధాన్యం మీద కనీస ధర 61 శాతం కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. సన్న బియ్యం కి వెయ్యి బోనస్ ఇవ్వాలన్నారు. మిగతా ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం వెయ్యి రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. రుణమాఫి చేయని కారణంగా రైతులు కొత్తగా రుణం తెచ్చుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు రైతులు అప్పులు ఎక్కడ తెచ్చుకోవాలి? రైతు బతుకు ఏంది? అని ప్రశ్నించారు. ఆగస్టు లో రుణమాఫీ చేస్తారనే నమ్మకం లేదన్నారు. ఆగస్టు వరకు వర్షాలు పడకుండా రేవంత్ రెడ్డి ఏమైనా ఆపుతారా? అని వ్యంగాస్త్ర వేశారు. 6 గ్యారంటీల పై సోనియమ్మ సంతకంతో ఇంటింటికి లెటర్ రాసింది కాంగ్రెస్ అన్నారు. భారత దేశాన్ని మోసం చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ ఆలోచన గుంట నక్క కన్నా ఎక్కువగా ఉంటుందన్నారు.ఎన్ని తరాలు మారినా కాంగ్రెస్ తీరు మారదన్నారు. 15 వందల తెలంగాణ బిడ్డల ప్రాణాలు తీసినందుకు సోనియా గాంధీ నీ జూన్ 2 న ఆవిర్భావ దినోత్సవం కు పిలుస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సోనియా గాంధీ ఎలా వస్తారు? అని మండిపడ్డారు. తెలంగాణను ప్రజలు దంచి తెచ్చుకున్నారు? సోనియా ఇవ్వలేదన్నారు. సోనియా వారసత్వ రాజకీయాలకు నాయకురాలు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల పోరాటం చేసి సుష్మ స్వరాజ్ పోరాటం తో తెలంగాణ వచ్చిందన్నారు. మార్కెట్ యార్డు లు విజిట్ చేస్తానని కిషన్ రెడ్డి అన్నారు.

# మోడీకి సరితూగే వ్యక్తి దేశంలో లేరు

**అసాధ్యం అనుకున్నవన్నీ సుసాధ్యం చేశారు**

**పివోకెను కలుపుకోవడానికి ప్లాన్ సిద్దం**

**రాజ్యసభ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్**

**నల్లగొండ,అక్షిత ప్రతినిధి :**






ప్రధాని మోడీకి సరితూగే వ్యక్తి దేశంలోనే లేరని బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన నాయకుడు మోదీ అని కొనియాడారు. కాశ్మీర్ లాల్ చౌక్ లో రాహుల్, ప్రియాంక స్వేచ్ఛగా తిరిగేలా చేశారని చెప్పారు. తూటాలతో ఉండే కాశ్మీర్ నేడు లక్షలాది మంది పర్యాటకులతో సందడిగా మారిందంటే దానికి మోదీ కారణమన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోడీ యాక్షన్ ప్లాన్ రెడీ చేశారని చెప్పారు. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు లక్ష్మణ్. గ్యారెంటీలు, ఉచితాల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతి పై రేవంత్ సర్కార్ ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. యాదాద్రి జిల్లాలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని లక్ష్మణ్ అన్నారు. గ్యారెంటీ లు, ఉచితల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని, కేసీఆర్ వేల కోట్లు దోచుకొని రేవంత్ రెడ్డి కి చిప్ప చేతికి ఇస్తే ఆ చిప్ప పట్టుకొని పదహారు వేల కోట్లు అప్పు తెచ్చిడన్నారు లక్ష్మణ్. అంతేకాకుండా.. ఢిల్లీకి రెండు వేల కోట్ల రూపాయల కప్పం కట్టిన రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం, విద్యుత్ మీద జరిగిన అవినీతి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోడీ యాక్షన్ ఎ÷–లాన్ అని ఆయన అన్నారు. ఇకపోతే నల్లగొండ బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేత, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ గాలికి వదిలేసిందని ఆమె అన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ఏమైందో కాంగ్రెస్ నేతలు చెప్పాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పాలనలో పాలనరాహిత్యం అవగాహన రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం లేదు.. గెలిపిస్తే ప్రయోజనం కూడా లేదన్నారు డీకే అరుణ. నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు తెలిసిన ఏకైక వ్యక్తి బీజేపీ అభ్యర్థి అని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి బిజెపి అభ్యర్థి విజయమే పరిష్కారమన్నారు.



# మా అమ్మాయిని వెతికి పెట్టండి

- పోలీసులకు మొర..
- - కిడ్నాప్ జరిగి 85 రోజులు అవుతుంది..
- - 50 రోజుల నుంచి ఫిర్యాదు తీసుకోవడం లేదు..
- - ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేయాలి
- - బాధితుడు రావుట్ల రాజన్న..



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :**

ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామానికి చెందిన రావుట్ల సుజాత, (22)ను శ్రీపాద లింబాద్రి, అనే వ్యక్తి కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన పోలీసులు ఫిర్యాదును స్వీకరించడం లేదని అమ్మాయి తండ్రి రావుట్ల రాజన్న, చెప్పారు. బాధితుడు రాజన్న బుధవారం విలేకరులతో మాట్లాడారు. గోవింద్ పెట్ గ్రామానికి చెందిన రాజన్న కుమార్తె సుజాత, నిజామాబాద్‌లోని ఒక కళాశాలలో డిగ్రీ చదువుతుంది. 7 మార్చి 2024 నాడు కళాశాలకు వెళు తున్నట్లు చెప్పి సుజాత, ఇంటి నుంచి వెళ్లిందన్నారు. ఇంటి నుంచి వెళ్లిన సుజాతను అదే గ్రామానికి చెందిన వివాహితుడైన శ్రీపాద లింబాద్రి, అనే వ్యక్తి కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడన్నారు. అతని తమ్ముడు శ్రీనివాస్, తల్లి యమున, సోదరి పద్మ సహాయ సహకారాలతో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారన్నారు. తమ కుమార్తె అదృశ్యమైన తర్వాత లింబాద్రి, కుటుంబ సభ్యులు గ్రామం నుంచి వెళ్లిపోయారన్నారు. లింబాద్రి ఫోన్ సైతం స్విచ్ ఆఫ్ లో ఉందన్నారు. అయితే మొదట తమ కుటుంబ సభ్యులు కోటగిరి సంజీవ్, పై అనుమానపడి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆ తర్వాత తమకు శ్రీపాద లింబాద్రి, అనే వ్యక్తి సుజాత,ను తీసుకెళ్లినట్లు తెలిసిందన్నారు. ఈ విషయమై ఫిర్యాదు చేయడానికి రాగా పోలీసులు దరఖాస్తును తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 రోజుల నుంచి ఫిర్యాదు స్వీకరించాలని స్టేషన్ చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని చెప్పారు. తమ అమ్మాయి సుజాతను కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన లింబాద్రి, తో పాటు సహకరించిన వారిపై కేసు నమోదు చేసి విచారణ జరపాలన్నారు. తన కుమార్తె జాడను కనిపెట్టి తీసుకొని రావాలని ఆయన వేడుకొన్నారు. అసలు తన కుమార్తె జీవించి ఉందా లేదా అన్న అనుమానాలు సైతం కలుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా పోలీసులు తన ఫిర్యాదును స్వీకరించి విచారణ జరిపి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# నిరుపేద కుటుంబానికి కొండంత భరోసా

## ఆర్థిక సాయం చేసిన ప్రముఖ వ్యాపారవేత్త నోముల కుమార్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నీర్నెముల గ్రామనికి చెందిన చిప్పలపల్లి మధు ఇటీవల కాలంలో మరణించ గా తన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ప్రముఖ వ్యాపారవేత్త నోముల కుమార్ వారి పిల్లల చదువు దృష్టిలో పెట్టుకొని తన వంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నోముల కుమార్ మాట్లాడుతూ ముందు భవిష్యత్తు లో కూడా వారి పిల్లల చదువు కోసం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. గ్రామం లో ఉన్న నిరుపేదలకు, ఉన్నత విద్యనభ్యసించుటకు ఇబ్బందులు పడే విద్యార్థులకు నా పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబెర్ నోముల ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు నోముల విష్ణు, నోముల చిరంజీవి, నోముల నర్సింహా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కృషి

## పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

రైతుల సంక్షేమానికి అవిశ్రాంత కృషి చేస్తామనివేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు జడ రాములు యాదవ్ అన్నారు. సంఘ సభ్యుల సమిష్టి సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పటిష్ఠతకు కృషి చేస్తానన్నారు. బుధవారంవేములపల్లిలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. సహకార సంఘం అభివృద్ధికిసంఘ సభ్యుల తోడ్పాటు అవసరం అన్నారు. రైతులకు అవసరమైన విత్త నాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులను అందు బా టులో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు. సభ్యులకు సహకార సంఘ అభివృద్ధి సహకార ఆడిట్, చట్టాలు అవగాహన సద స్సు జరిగింది. ఈ సదస్సులో డిప్యూటీ రిజిస్ట్రార్ రిజిస్టార్ విజయలక్ష్మి, జాయింట్ రిజిస్ట్రార్ సంగీత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాంబాయి, సీనియర్ ఇన్స్పెక్టర్ స్వామిలు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ, ఉపాధ్యక్షులు వల్లపుదాస్ పద్మ, డైరెక్టర్ లు నారాయణ శ్రీలత, చిర్ర సాంబమూర్తి, లచ్చిరెడ్డి, మల్లికంటి పాపయ్య సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి

- 26 పాఠశాలలను స్థాపించిన దర్శనికుడు

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలుగు నేలపై మాహాత్మాగాంధీ, అంబేద్కర్‌ల కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుక,దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక,అదిహిందూఉద్యమ నిర్మాత,విద్యాప్రదాత, దీనజన బాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయం భాగ్యసాహెబ్ మాదరి భాగ్యరెడ్డి వర్మ, 136 వ. జయంతి కార్యక్రమాన్ని నేడు మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గంట సదానందం,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్, ఉపాధ్యక్షులు ముగా ప్రభాకర్,షెట్పల్లి నారాయణ,మున్సిపల్ ఉద్యోగుల సంఘం కన్వీనర్ పింజ అశోక్,ఆర్మూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పింజ భూమేష్,మాలల జేఏసీ ఉపాధ్యక్షుడు కొంతం పూర్ణచందర్,జర్నలిస్ట్ పింజ సుదర్శన్,సీనియర్ దళిత నాయకులు వసంత్ రావు,అంగులి మాల,పులి సాయిరాం, సీనియర్ న్యాయవాది ఆవుల అశోక్, లు పాల్గొని భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పులమాలలతో ఘనంగా నివాళులు పించారు.



# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## -ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం సి. పి. ఓ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్ తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహ నాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలె న్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సా యంతో 261కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 73 కాగా కాజీపేట 88, వరంగల్ 100 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకో వాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ గారి ద్వారా 03 నెలలు లైసెన్సు రద్దు చేయడం మరియు అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది .. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు: తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్,హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు , శ్రీధర్ , షకూర్ , నాగబాబు తో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు పూర్ణ చంద్ర రెడ్డి, యుగంధర్ ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం...

## ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి: ఆంజనేయరాజు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈనెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం లాంటివని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆంజనే యరాజు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సదరు శాఖ అధికారి ఇం టర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలపై పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 2384 మంది హాజరవుతుండగా జనరల్ 1879మంది, ఒకేషనల్ కోర్సు క్రింద 505 మంది ఉన్నట్లు తెలియజేశారు. వీరికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు 1606 మంది హాజరవుతుండగా జనరల్ 1230మంది, వృత్తి విద్య కోర్సుల కింద 376 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 11 కేంద్రాలలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలో 6 పరీక్ష కేంద్రాలు, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో 3 పరీక్ష కేంద్రాలు, ప్రైవేటు జూనియర్ కళాశాలలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ప్రాక్టిక ల్స్ జూన్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 11 మంది చీఫ్ సూపరిండెంట్లు 11 మంది డిపార్ట్మెంట్ అధికారులు ఇద్దరు అడిషనల్ చీఫ్ సూపరిండెంట్ లు ఒక కస్టోడియన్ ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీం మరొకటి సిట్టింగ్ స్క్వాడ్ టీం నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్స్ ఎలక్ట్రికల్ గాడ్జెట్స్ కు అనుమతి లేదన్నారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. పరీక్షలు నిర్వహణ సమయంలో వైద్య శిబిరం ఏర్పాటు తోపాటు త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సుంచనకోట యాదగిరి కుటుంబానికి 2 లక్షల చెక్కు పంపిణీ చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిందని పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద భీమా సదుపాయం కల్పిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఇలా ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు.. సిద్దిపేట నియోజకవర్గం లోని ఇప్పటి వరకు 48 మంది కీ 2లక్షల చొప్పున 96 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి అన్నారు. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి 2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు తెలిపారు. నంగునూర్ మండల కేంద్రం కీ చెందిన సుంచన కోట యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోగ వారి కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ 2లక్షలు మంజూరు అయింది భార్య మాదవి కీ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గ ఆ చెక్ ను అందజేశారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం బచ్చన్నపేటలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నా గ్రామ కాంగ్రెస్ నాయకులు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆదేశానుసారం పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం జనగామ నియోజకవర్గ-బచ్చన్నపేట మండల కేంద్రంలోని బీడీ కాలనీలో, అంజయ్య నగర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మహాత్మ చారి, కర్రే నరేష్ ల ఆద్వర్య ంలో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, సందేలా రామ్ గురపు బాలరాజు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రామచందర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మ దిన వేడుకలు ఎల్లమ్మ బండ లో గోదాకృష్ణ పంక్షన్ హాల్ లో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు మధ్యన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాండ్ర రామ చందర్ గౌడ్ పాల్గొని కేక్ కటింగ్ చేసి దొడ్ల వెంకటేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిమ్మల రామక్రిష్ణ గౌడ్, మెరాజ్, రాజు, వినోద్, విజయ్ లు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# కుట్రా? ప్రమాదమా?

అమెరికా సామ్రాజ్యవాదాన్ని, ఇజ్రాయిల్ నరమేధాన్ని ఎదిరించి పోరాడుతున్న ఇరాన్‌కు నేతృత్వం వహిస్తున్న ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ కూలి మరణించడం దిగ్భ్రాంతికరం. ఆయనతోపాటు విదేశాంగ మంత్రి హెుస్సేన్ అమీర్ అబ్దొలాహియన్, తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్సు గవర్నర్, మరో ఐదుగురు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. భారీ వర్షాలు, పొగమంచు కారణంగా పర్వత శ్రేణుల్లో ప్రమాదం జరిగిందని పాశ్చాత్య మీడియా చెబుతుండగా, 'సంఘటన'గా ఇరాన్ పేర్కొంది. ప్రమాదమా? కుట్రా? అనే అంశాన్ని నిర్ధారించలేదు. సంఘటనా స్థలంలో విచారణ నిర్వహించడంతోపాటు నిజానిజాలు తేల్చడానికి సైనిక, వైమానిక నిపుణులతో





ఉన్నత స్థాయి కమిటీని నియమించింది. అధ్యక్షుడి హెలికాప్టర్‌తోపాటు వెళ్లిన మరో రెండు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోగా, ఈ హెలికాప్టర్ ఒక్కటే కూలిపోయిన నేపథ్యంలో కుట్రకోణం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అత్యాధునిక ఆయుధాలతోపాటు సంపదతో అగ్రరాజ్యంగా ఉన్న అమెరికా 'దుష్ట రాజ్యం' అంటూ ఇరాన్‌పై ఆంక్షలు విధించినా.. అద రకుండా, బెదరకుండా సామ్రాజ్యవాదంపై అలుపెరగని పోరాటం చేస్తోంది. వేల సంవత్సరాల చరిత్ర, భారత్‌సహా అనేక ప్రాచీన దేశాలతో వ్యాపార సంబంధాలు ఉన్న ఇరాన్ నాలుగున్నర దశాబ్దాల క్రితం రాజరికానికి ముగింపు పలికింది. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి అధ్యక్ష పదవికి, పార్లమెంటుకు ఎన్నికలు జరిగే ఈ దేశంలో షియా

### చట్టాల ఆధారంగా పాలన సాగుతుంది.

మధ్య ప్రాచ్యంలో పట్టు సాధించి, అపార చమురు నిక్షేపాలపై పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తున్న అమెరికాకు ప్రధాన అడ్డంకిగా ఇరాన్ ఉంది. 2021 ఆగస్టులో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రైసీ మతపరంగా సాంప్రదాయ వాది అయినా సామ్రాజ్యవాద వ్యతిరేకి. చైనా, రష్యాలతో సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లి, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను ఐక్యం చేసేందుకు ప్రయత్నించారు. నూతన టెక్నాలజీని, మందులు, వైద్య పరికరాలను, విమానాలు, హెలికాప్టర్ల విడిభాగాలు సైతం రాకుండా యుఎస్ అడ్డుకుంటోంది. ఆదివారం కూలిన అధ్యక్షుడి బెల్ 212 హెలికాప్టర్ 1979కి ముందు ఇరాన్ చివరి రాజు షా మహ్మద్ రెజా పహ్లావీ హయాంలో సమకూర్చుకున్నది. ఇది కూలిన సంఘటనకు నేరస్తుల్లో అమెరికా ఒకటని ఇరాన్ విదేశాంగశాఖ మాజీ మంత్రి జావెద్ జరీఫ్ తేల్చిచెప్పారు. ఆంక్షల వల్ల, తలెత్తిన నిర్వహణా లోపాల కారణంగా 1979 నుంచి ఇరాన్‌లో జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రముఖులు సహా దాదాపు రెండు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక దేశాల అధినేతలను హత్య చేసిన చరిత్ర ఉన్న అమెరికా నిఘా సంస్థ సిఐఎది. ఇజ్రాయిల్ నిఘా సంస్థ మొసాద్ పలువురు ఇరాన్ కీలక అధికారులను, నేతలను ఇటీవలి సంవత్సరాల్లో హత్య చేసింది. ఇరాన్ అణు శాస్త్రవేత్తలు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) కమాండర్ కాసెం సోలిమని హత్య తదితర అనేక దుశ్చర్యలకు ఇవి పాల్పడ్డాయి. సిరియాలోని ఇరాన్ దౌత్య కార్యాలయంపై క్షిపణి దాడి చేసి జనరల్ మహ్మద్ జాహెదీసహా ఏడుగురు సీనియర్ ఐఆర్‌జిసి కమాండర్లను హత్య చేసింది. దీనికి ప్రతిస్పందనగా%ా% అనేక దశాబ్దాల తరువాత ఇజ్రాయిల్‌తో నేరుగా తలపడింది రైసీ నాయకత్వంలోనే. అగ్రరాజ్యాలపై ఒత్తిడి తెచ్చేందుకు, ఇజ్రాయిల్‌కు కళ్లెం వేసేందుకు హమాస్, హౌతీ, హిజ్బుల్లా తదితర సంస్థలకు ఆర్థిక, ఆయుధ చేయూతనందిస్తోంది. రైసీ, అబ్దొల్లాహియన్ మరణించడం దేశీయంగానూ, అంతర్జాతీయంగానూ ఇరాన్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రస్తుతం దేశ తొలి ఉపాధ్యక్షుడిగా ఉన్న మహమ్మద్ మొఖ్బర్ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అక్కడి రాజ్యాంగం ప్రకారం 50 రోజుల్లో అధ్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇజ్రాయిల్ నరమేధానికి ప్రత్యక్షంగా సహకరిస్తూ%ా% వేల మందిని బలిగొంటున్న అమెరికా%ా% ఈ వ్యక్తి చేతులు రక్తంతో తడిశాయని సంతాప సందేశంలో పేర్కొనడం విడ్డూరం. మోడీ హయాంలో అమెరికా అడుగులకు మడుగులొత్తుతూ.. ఇజ్రాయిల్‌కు వంత పాడుతున్నా%ా% ఇరాన్ మనకు మిత్రదేశంగానే కొనసాగుతోంది. తాజా సంక్షోభాన్ని తట్టుకుని ఇరాన్ మరింత ముందుకు వెళ్లాలని ఆశిద్దాం.

# అజూనీ బయోటెక్ రైట్ ఇష్యూ ప్రారంభం




**అహ్మదాబాద్ :**

అజూనీ బయోటెక్ లిమిటెడ్ రైట్ ఇష్యూ మంగళవారం ప్రారంభమైంది. దీని ద్వారా రూ.43.81 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా మే 31న ఈ ఇష్యూ ముగియనుంది. ఈ నిధులను భూసేకరణ, సైట్ డెవలప్‌మెంట్, సివిల్ వర్క్, ప్లాంట్, మిషనరీ లాంటివి సేకరించడంతో పాటు వర్కింగ్ కేపిటల్ అవసరాలు, కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనున్నట్లు తెలిపింది.

# షార్ప్ మల్టీఫంక్షనల్ ప్రింటర్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ :**

జపాన్‌కు చెందిన షార్ప్ కార్పొరేషన్ భారత అనుబంధ సంస్థ షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ (ఇండియా) తమ నూతన కాంపాక్ట్ కలర్ మల్టీఫంక్షనల్ ప్రింటర్ ఎంఇపి బిప్షిసి533డబ్ల్యుడిని ఆవిష్కరించింది. దీంతో పాటు ఇంటరాక్టివ్ వైట్‌బోర్డ్ పిఎన్షఎల్‌సి752, పిఎన్‌ఎల్‌సి862లను విడుదల చేసినట్లు వెల్లడించింది. కొత్త కాంపాక్ట్ ఎంఇపి ఎ3 కలర్ మల్టీ ఫంక్షన్ ప్రింటర్‌ల గరిష్ట సామరర్థ్యాలను కలిగి ఉందని షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ ఇండియా ఎండి ఒసాము నరిటా పేర్కొన్నారు. ఎంఇపి ధరను రూ.2.72 లక్షలుగా, ఇంటరాక్టివ్ వైట్‌బోర్డు ధరను రూ.4,92,000గా ప్రకటించింది.



# ఎఐతో సంపన్నులకే లబ్ధి

## ఉద్యోగాలు పోతాయ్ జెఫ్రీ హింటన్ వెల్లడి



కృత్రిమ మేధా (ఎఐ)తో సంపన్నులకే లబ్ధి చేకూరనుందని టెక్నాలజీ నిపుణుడు, ఎఐ గాడ్ ఫాదర్‌గా గుర్తింపు పొందిన జెఫ్రీ హింటన్ అన్నారు. నూతన టెక్నాలజీ ఉత్పాదకతను పెంచి సంపదను సఅష్టించినా అది తిరిగి సంపన్నుల ఖజానాలోకే వెళ్లనుందని ఆవేదన వ్యక్తం చేశారు. జెఫ్రీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఎఐతో ప్రపంచానికి మేలు చేకూరి సంపదను సమకూర్చినప్పటికీ.. ఈ టెక్నాలజీతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి, సామాన్యులకు ఆ సంపద చెందకుండా కేవలం డబ్బున వారి చేతుల్లోకే వెళ్తుందన్నారు. ఇది సమాజానికి చాలా చేటు చేస్తుందని హెచ్చరించారు. ఎఐ వల్ల నష్టపోయిన ప్రజలకు కనీస రాబడిని ప్రభుత్వం సమకూరిస్తే వారు ఇబ్బందులకు లోనుకాకుండా చూడవచ్చని సూచించారు. ఎఐతో మనుషులు చేసే ఉద్యోగాలు కనుమరుగవుతాయని, మానవాళి విధ్వంసానికి ఇది దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. ఎఐతో పొంచి ఉన్న ముప్పుపై జెఫ్రీ హింటన్ పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మేధాతో మనుషులు చేసే ఉద్యోగాలు కనుమరుగవుతాయని, దీనిపైనే తాను కలత చెందుతున్నానని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలు తమ సేవలను మరింత సులభతరం చేసుకోవడానికి, వ్యయాలను పొదుపు చేసుకోవడానికి ఎఐలను అభివృద్ధి చేసుకుంటున్నా యి. అన్ని టెక్నాలజీ కంపెనీలు ప్రస్తుతం ఎఐపైనే దృష్టి పెట్టాయి. పోటాపోటీగా ఈ సాంకేతికతను అభివృద్ధి చేయడంలో బిజీగా ఉన్నాయి.

# ఎగిసిన చమురు, బంగారం

## ఇరాన్ అధ్యక్షుడి మృతి ఎఫెక్ట్

**న్యూఢిల్లీ :**

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ అజర్ బైజాన్ హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందడంతో చమురు, బంగారం ధరలు పెరిగాయి. రైసీ మరణ వార్తతో వెంటనే సోమవారం చమురు ఎక్కువ ఉత్పత్తి చేసే మధ్యప్రాచ్య ప్రాంతంలో రాజకీయ అనిశ్చితి నెలకొనడంతో చమురు ధరలు పెరిగిపోయాయి. అంతర్జాతీయంగా బంగారం ధరలు కూడా ఎగిశాయి. ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. స్పాట్ బంగారం ఔన్సు ధర 1 శాతం పెరిగి 2,438.44 డాలర్లకు చేరుకుంది. యుఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 1.1 శాతం పెరిగి 2,442.60 డాలర్లుగా నమోదయ్యింది. గ్లోబల్ అనిశ్చితులు ఏర్పాడితే ఇన్వెస్టర్లు పసిడిపై పెట్టుబడులను సురక్షితంగా భావించడంతో ఆ లోహానికి డిమాండ్ పెరుగుతంది. చమురు బ్యారెల్‌కు 41 సెంట్లు లేదా 0.5 శాతం పెరిగి 84.39 డాలర్లకు చేరుకుంది.




www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# బజాజ్ ఫైనాన్స్‌తో టాటా మోటార్స్ జట్టు




**ముంబయి :**

ఫైనాన్సింగ్ ఎంపికలను మెరుగుపరచడానికి, సులభతరం చేసే ప్రయత్నంలో భాగంగా టాటా మోటార్స్ కొత్తగా బజాజ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదర్చుకుంది. టాటా అనుబంధ సంస్థలైన టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ (టిటిపివి), టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ (టిపిఇఎం) సంస్థలు బజాజ్ బజాజ్ ఫైనాన్స్‌తో చేతులు కలిపినట్లు పేర్కొన్నాయి. ఈ ఒప్పందంపై టిపిఇఎం సిఎఫ్ఒ ధీమన్ గుప్తా, బజాజ్ ఫైనాన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ భట్ సంతకం చేశారు. తమ డీలర్ భాగస్వాముల కార్యకలాపాలను సులభతరం చేయడంలో వారికి సహాయపడే ఫైనాన్స్ పరిష్కారాల కోసం చురుకుగా పని చేయడం తమకు సంతోషంగా ఉందని ధీమన్ పేర్కొన్నారు.

# భెల్‌కు రూ.490 కోట్ల లాభాలు

**న్యూఢిల్లీ :**

ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 25.6 శాతం తగ్గుదలతో రూ.489.62 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.658.02 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.8,226.99 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో 0.4 శాతం పెరిగి రూ.8,260.25 కోట్లుగా చోటు చేసుకుంది. భారత విద్యుత్ రంగ తయారీ పరికరాల్లో భెల్ 53 శాతం వాటాను కలిగి ఉంది. 2023-24లో కంపెనీ నికర లాభాలు 56.85 శాతం తగ్గి రూ.282 కోట్లకు పరిమితమయ్యాయి. 2022-23లో రూ.654.12 కోట్ల లాభాలు సాధించింది. మంగళవారం బిఎస్ఇలో భెల్ షేర్ 2.95 శాతం పెరిగి రూ.319.20 వద్ద ముగిసింది.

# కన్నుల పండుగగా బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణం



కోదాడ అక్షిత ప్రతినిధి



కోదాడ మండలం యర్రవరం గ్రామంలో శ్రీ దూళ్ళ గుట్ట మహా క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణం దేవాలయ చైర్మన్ నలజాల జగన్నాథం పర్యవేక్షణలో వేద పండితుల చే అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి. పూజా కార్యక్రమాలు భక్తజనుల నడుమ ఎంతో వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణానికి వాడవాడలా వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు కోరిన కోరికలు నెరవేరుస్తున్న బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణానికి జనం పోటెత్తారు స్వామివారి కల్యాణానికి గుడి చైర్మన్ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించారు నిత్య అన్నదానం ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ కళ్యాణ మహెూత్సవంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, యర్రవరం మాజీ సర్పంచ్, ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం, గౌరవ అధ్యక్షులు భాష బోయిన భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి రూ. 1.65 లక్షల ఆర్థిక సాయం అందజేత

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పానుగుల్ల వెంకటేశం గౌడ్ ఈనెల 12న అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు వెంకటేశంతో పాటు 1985-86 విద్యాసంవత్సరంలో గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన తోటి మిత్రులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి సేకరించిన రూ. 1.65 లక్షల నగదును మృతుడి కుమారుడు శివకుమార్ కు ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొయగూర శ్రీనివాస్ (సన్నీ), కంచర్ల కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, తాటి ధనుంజయ, గోలి శ్రీనివాసులు, వీరమల్ల శ్రీనివాస్, గోపగోని అంజయ్య, శివశెట్టి సుదర్శన్, ఉప్పల అంజయ్య, కొండ శేఖర్ రెడ్డి ఫైళ్ల మల్లేశం, గరిషె వెంకటేశం, చెరుకుపల్లి నరేందర్, కొయగూర లింగస్వామి, మారగోని జంగయ్య, అండాలు, బెదరకోట యాదయ్య, కెఎల్ వీ. ప్రసాద్, బండమీది కిషన్ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి




యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

ఈనెల 27 న వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు, పోలీస్ సూపరింటెండెంట్ లకు తెలిపారు.బుధవారం నాడు ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎం.ఎల్.సి. ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని, అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్, సహాయ రిటర్నింగ్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి, జిల్లా చేనేత జౌళీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.




# అసాధ్యమైన పనులను మోడితోనే సుసాధ్యం

## బిజెపి ఓబీసీ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ రాజ్యసభ డాక్టర్ కె లక్ష్మణ్

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :





అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన నాయకుడు ప్రధాని మోడీ అని బిజెపి ఓబీసీ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెన్నార్ గార్డెన్లో నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ సరితూనే వ్యక్తి ఈ దేశంలో లేదని లాల్ చౌక్ లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ స్వేచ్ఛగా తిరిగేలా చేసింది మోడీ అని గర్వంగా చెప్పారు. తూటాలతో ఉండే కాశ్మీర్ నేడు లక్షలాది మంది పర్యాటకుల సందడి నెలకొంది అంటే మోడీ కారణమన్నారు. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.గ్యారెంటీలు, ఉచితల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ వేల కోట్లు దోచుకొని రేవంత్ రెడ్డికి చిప్ప చేతికి ఇస్తే ఆ చిప్ప పట్టుకొని పదహారు వేల కోట్లు అప్పు తెచ్చిండని అన్నారు. ఢిల్లీకి రెండు వేల కోట్ల రూపాయల కప్పం కట్టిండని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం ,విద్యుత్ మీద జరిగిన అవినీతి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాయిదాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోడీ యాక్షన్ ప్లాన్ చేస్తున్నట్టు చెప్పారు. విద్యావంతులు, మేధావులు ఆలోచించి ప్రశ్నించే గొంతు ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా నాయకులు చందా మహేందర్, తాడూరి శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటికుంటలో మునిగి ఇద్దరు చిన్నారుల మృతి

## ప్రాణం తీసిన ఈత సరదా

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో బుధవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లిన ఇరువురు చిన్నారులు ప్రమాదవశాత్తు అందులో పడి ఇళ్ల ధనుష్ (11), పెద్దిశెట్టి సాత్విక్ (8) లు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు ప్రాంతానికి చెందిన ఇళ్ల నాగరాజు, సౌజన్య దంపతులు బ్రతుకుతెరువు కోసం దామరచర్ల మండల కేంద్రానికి దశాబ్ద కాలం క్రితం వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. వారికిద్దరు కుమారులు. గురువారం దామరచర్లలో ముత్యాలమ్మ జాతర పర్వదినం ఉండటంతో పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంకి చెందిన తోడల్లుడు పెద్ది శెట్టి నరేంద్ర కుటుంబాన్ని ఆహ్వానించారు. కుటుంబ సభ్యులు పండగ ఏర్పాట్ల హడావుడిలో ఉండగా చిన్నారులు ధనుష్, సాత్విక్ లు ఇరువురు ఈత సరదాతో గ్రామ శివారులోని నాగుల చెరువు ప్రాంతానికి వెళ్లారని, ప్రమాదవశాత్తు అందులో పడి మునిగిపోవడంతో గమనించిన మరికొందరు చిన్నారులు కేకలు వేస్తూ సమాచారం అందించడంతో కొందరు గ్రామస్తులు వెళ్లి ఇరువురిని బయటకు తీసుకు వచ్చిన అప్పటికే ధనుష్ ఊపిరి ఆడక చనిపోగా, కొనఊపిరితో ఉన్న సాత్విక్ ను మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేసిన పరిస్థితి విషమించి సాత్విక్ కూడా మరణించినట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

### జాతర వేళ గ్రామంలో విషాదఛాయలు......

గ్రామంలో ముత్యాలమ్మ జాతర జరుగుతుండగా ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతితో బాధితులు విలపిస్తున్న తీరు పలువురు ని కంటతడి పెట్టించింది. పండగ సరదాలో పాల్గొనేందుకు రాష్ట్రం దాటి వచ్చి కుమారుణ్ణి కోల్పోయామంటూ సాత్విక్ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు కలచివేసింది.

# బిజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా సుర్వి మల్లేశం గౌడ్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రామన్నపేట మండల అధ్యక్షులుగా నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి మల్లేశం గౌడ్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు.మంగళవారం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో నియామక పత్రం అందజేసిన అనంతరం జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ బిజెపి గ్రామ గ్రామాన బలోపేతం దిశగా నియామకాలను చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే సుర్వి మల్లేశం గౌడ్ నియామకమన్నారు. బీజేపీని గడప గడపకు చేర్చేలా కృషిచేయాలని రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి లో పాలు పంచుకోవాలని అన్నారు. సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినా జిల్లా నాయకత్వం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం చేస్తూ రైతు సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యలు తీరుస్తామన్నారు.తన నియామకానికి కృషి చేసిన జిల్లా నాయకులకు, మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య,మండల సినియర్ నాయకులకు ఈ సందర్భంగా మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.







# ఉపాధి పనులు పరిశీలించిన కేంద్ర ఏఎస్ఓలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

కేంద్ర ప్రభుత్వ సచివాలయం అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం బుధవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరును పరిశీలించారు. ఆ గ్రామంలో ఉపాధి కూలీలకు ఏ విధంగా పనులు కల్పిస్తున్నారు ఎంత వేతనం వస్తుంది అడిగి తెలుసుకున్నారు. ఒకరిద్దరు అధికారులు వారితో కలసి మట్టి మోశారు. వారి వెంట స్థానిక ఎంపిడిఓ ఏం. శేషగిరి శర్మ, ఎంపిఓ వీరారెడ్డి, ఉపాధి ఏపిఓ కలావతీలున్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :






ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నట్లు తుర్కపల్లి మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం ఆయన మాదాపురం, మల్కాపూర్, కెసియ తండా, తుర్కపల్లి గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అన్ని వసతి సౌకర్యాలు కల్పించుటకు అందులో భాగంగా పాఠశాలల్లో మంచినీటి వసతులు, మైనర్ రిపేర్, బాల బాలికలకు మూత్రశాలలు రిపేర్ చేయడం, విద్యుత్ సౌకర్యం కల్పించుచున్నట్లు తెలిపారు. ఇట్టి పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఈ పనులను నాణ్యతతో నెల చివరిలోగా పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులను ఆదేశించారు. ఇట్టి పనులను ప్రతిరోజు గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించి పనుల పనుల ప్రగతి నివేదికను ప్రతిరోజు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏఈ అమరేందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నేత పెన్నా అనంతరామ శర్మ మృతి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :



ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సిపిఎం సీనియర్ నేత పెన్నా అనంతరామశర్మ (90) కొద్దిసేపటి క్రితం మృతి చెందారు. నల్గొండలోని రామగిరిలోని ఆయన స్వగృహంలో వయాభారంతో బుధవారం రాత్రి 9 గంటలకు మృతి చెందిన జరిగింది. కట్టంగూరు మండలం పిట్టంపల్లిలో జన్మించిన అనంతరామ శర్మ చిన్నప్పటినుంచి ప్రగతిశీలభావాలతో పెరిగారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం వైపు తన మళ్లారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించారు. నల్గొండలోని ఎన్జీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కమ్యూనిస్టు పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా మారారు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అనంతరం సిపిఎం పార్టీలో కీలక నేతగా ఏదిగారు. ప్రారంభంలో సిపిఎంలో కీలకంగా ఉంటూ దండంపల్లి. గ్రామ సర్పంచ్గా కూడా రెండు దశాబ్దాలకు పైగా సేవలందించారు. రైతు వ్యవసాయ కార్మిక కార్మిక ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారు. నల్లగొండ జిల్లాలో సిపిఎం పార్టీ విస్తరణ కోసం అహర్నిశల కృషి చేశారు. నల్గొండ జిల్లా ఉద్యమ నిర్మాతలైన వివిఎన్, స్వరాజ్యం, నర్రా రఘువరెడ్డి లాంటి ఉద్దండ అనేకలతో కలిసి పార్టీలోకి కీలకంగా వ్యవహరించారు. నల్లగొండ జిల్లాలో కార్మిక ఉద్యమాన్ని పటిష్టం చేసేందుకు సిఐటియూలో చాలా కాలం పని చేసారు. సిపిఎం పార్టీ నల్లగొండ డివిజన్ కార్యదర్శి గాను చాలా కాలం సేవలు అందించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా కూడా చాలాకాలం బాధ్యతలు నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ల కోసం చివరి వరకు వరకు వెళ్లి కొట్లాడారు. తన స్వగ్రామం పిట్టంపల్లి వరకు వెళ్లి ఓటు వేసి రావడం ఆయన నిబద్ధత కు నిదర్శనము. బుధవారం సాయంత్రం కూడా టివి చూస్తూ గడిపిన అనంతరామ శర్మ హఠాత్తుగా మృతి చెందడం జరిగింది. కాగా అనంతరామ శర్మకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

### సంతాపం తెలిపిన సీపీఎం నేతలు

అనంతరామ శర్మ మృతి విషయం తెలిసిన సిపిఎం నేతలు ఆయన మన పార్థివ దేహాన్ని సందర్శించి మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరామ శర్మ పార్థివదేహంపై ఎర్రజెండాను కప్పి సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పార్టీ నేతలు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య , పాలడుగు నాగార్జున,పాలడుగు ప్రభావతి,శ్రీశైలం, లక్ష్మీ నారాయణ, సయ్యద్ హాశం, సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు. శర్మ మృతి కి సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి తమ సంతాపం తెలిపారు. సింగపూర్ లో ఉన్న ఆయన చిన్న కుమారుడు వచ్చాక అంత్రక్రియలు నిర్వహించినట్లు సమాచారం.

# పట్టభద్రుల ఎన్నికకుఏర్పాట్లు పూర్తి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



వరంగల్– ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కు తెలియజేశారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్– ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తోపాటు, ఉప ఎన్నికలు జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లు,ఏ ఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై సీఈవో అడిగగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పరిధిలో 600 పోలింగ్ కేంద్రాలు, మరో 5 ఆక్సిలరి పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 5 లక్షల బ్యాలెట్ పేపర్లు రాష్ట్రస్థాయి నుండి రావడం జరిగిందని ,వాటన్నిటిని సంబంధిత జిల్లాలకు పంపించామని, పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరందరికీ మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేస్తున్నామని, 96 టేబుల్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాసిగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎంఎల్ సి ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని, అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు నల్గొండ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన జిల్లాల అదనపు కలెక్టర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఎం ఎల్ సి ఎన్నికల పై సూచనలు చేశారు. ముఖ్యంగా పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను రిసెప్షన్ కేంద్రానికి తీసుకురావడంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్లతో క్లోస్డ్ కంటైనర్ వాహనాలలో తేవాలని, ఈనెల 24న ఇతర పోలింగ్ సిబ్బంది మెటీరియల్ వస్తుందని దానిని తీసుకోవాలని,తక్షణమే పోలింగ్ సిబ్బంది ఉత్తర్వులను పంపించాలని, ఈ నెల 24న పోలింగ్ సిబ్బంది రండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారుజిల్లా ఎస్పీ చందన దీప్తి ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ నల్గొండ, మిర్యాలగూడ ఆర్డీవోలు, ఏఆర్వోలు రవికుమార్, శ్రీనివాసరావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాగా, రాష్ట్రస్థాయి నుండి ఆదనపు సీఈవోలు సర్ఫరాజ్ , లోకేష్ కుమార్, డిప్యూటీ సిఈవో ఎల్ సత్యవాణి తదితరులు హాజరయ్యారు.

# రుద్రప్ప చెరువు సర్వే

**220 ఎకరాలు ఆక్రమణ**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రప్ప చెరువు ఆక్రమణకు గురవుతున్నదని తెలుసుకున్న ఆర్డీఓ జి.శ్రీనివాస రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్ తమ సిబ్బందితో కలిసి బుధవారం చేరుకుని సర్వే చేపట్టారు. సుమారు 320 ఎకరాల మేర విస్తరించి ఉన్న చెరువు సుమారు 100 ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని ప్రాథమిక అంచనా. కొంతమంది చెరువు శిఖంభూమి చదును పంట పోలాలుగా మారుస్తున్నారని తెలుసుకున్న అధికారులు నాలుగు సర్వే బృందాలుగా ఏర్పడి యుద్ధప్రాతిపదికన సర్వే చేస్తున్నారు. సర్వేలో ఇప్పటివరకు సుమారు 40 ఎకరాలు ఆక్రమణకు గురైందని తేలిందని ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ హరిబాబు తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే చేయిస్తుండగా నీటిపారుదల శాఖ అధికారులు ఎవరు లేక పోవడం విశేషం. ఆర్డీఓ శ్రీనివాస్ రావు వెంటనే ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి సర్వే జరుగుతుందని వెంటనే హద్దురాళ్ళు పాతించాలని ఆదేశించారు. అదేవిధంగా అలుగు పునర్నిర్మించాలని, గరిష్ఠ నీటిమట్టం (ఎఫ్టీఎల్) ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. చెరువులను ఖబ్జా చేస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు పెడతామని ఆర్డీఓ, తహసీల్దార్ హెచ్చరించారు. సర్వేలో ఆర్ఐ టీ.రామకృష్ణ, సర్వేయర్లు నాగార్జున, ఎండీ. ఖదీర్, సత్యనారాయణలు నిర్వహించారు. నెల క్రితం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయితీ పరిధిలోని వెంకటాద్రిపాలెం శివారు చెరువు శిఖం ఖబ్జాకు గురవుతుండగా ఆర్డీఓ, తహసీల్దార్ సర్వే జరిపించి ఆక్రమణకు గురైన సుమారు 16 ఎకరాలను స్వాధీనం చేసుకుని హద్దు రాళ్లు పాతించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం

చేర్యాల, మే 22 అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్, చేర్యాల మండల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గూడూరు బాలరాజు, మరియు గ్రాడ్యుయేట్ ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి

**– మరో నెలలో పంచాయతీ ఎన్నికలు**

**– పంచాయతీ ఎన్నికల పోటీల్లో ఆశావాహులు**

**– గతంలో ఉన్న రిజర్వేషన్లు ఉంటాయాలేదా**

**– గ్రామాలలో జోరందుకున్న నాయకుల హడావుడి**

**– గతంలో ఊరు వదిలి వెళ్ళిన నాయకులు మళ్లీ స్వగ్రామంలో**

**– నూతన గృహాలు ఏర్పరచుకుంటున్న సర్పంచ్ ఆశావాహులు**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మొన్నటి వరకు గ్రామాల్లో నాయకుల లోక్సభ ఎన్నికల హడావుడిలో ఉన్నారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభం కానుంది. గత సంవత్సరం జనవరి తో సర్పంచుల పదవి కాలం ముగిసిపోయింది. అప్పటినుంచి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలో పాలన కొనసాగుతుంది. మరో నెలలో అనగా జూన్ లో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఈ తరుణంలో గ్రామాలలో పలు పార్టీల నాయకుల్లో టెన్షన్ మొదలైంది. జూన్ లేదా జూలై లోనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయన్న వార్తలు ఒకవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది అన్న వార్తలు మరోవైపు గ్రామాల్లో హడావుడిగా చేస్తున్నాయి. ఇప్పటివరకు గతంలో ఉన్న గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఉంటాయా లేదా అనేది నాయకులు ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఆయా గ్రామాల్లో సర్పంచులు గా కావాలని ఆశతో ఉన్న వివిధ పార్టీల నాయకులు పంచాయతీ వార్డుల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. ఎన్నికల్లో చేరికను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటినుంచి యువతను మంచిగా చేసుకోవడానికి పన్నాగం మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. గ్రామాల్లోని నాయకులు ఇప్పటినుంచే ప్రతి ఒక్కరిని ఆప్యాయతో పలకరింపులు మొదలుపెట్టారు. వివిధ పార్టీల నాయకులు ఎవరికి వారే ప్రయత్నాలు చేసుకుంటున్నారనేది గ్రామాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతర సామాజిక వర్గాల ప్రతినిధులు కూడా ఈ పంచాయతీ ఎన్నికల వైపు దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఎప్పుడూ గ్రామాన్ని వదిలి వెళ్ళిన అగ్రవర్ణ నాయకులు పంచాయతీ ఎన్నికల




పోటీ చేయాలనుకున్న ఆశావాలు రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆందోళనలో ఉన్నట్టు తెలుస్తుంది. నిన్న మొన్నటి వరకు లోక్సభ ఎన్నికల్లో హడావిడిగా ఉన్న నాయకులు ఇకనుంచి పంచాయతీ ఎన్నికల కో సిద్ధం కాక తప్పడం లేదని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల సమయం రోజురోజుకు దగ్గర పడుతుండడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని చర్చలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో గతంలో మండలంలోని గ్రామాల్లో ఎక్కువ శాతం టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉండగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కొందరు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరగా మరికొందరు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అయితే వారి సమయం వస్తుండడంతో మళ్లీ సొంత గ్రామాల వచ్చి గ్రామ ప్రజలపై కపట ప్రేమను చూపిస్తున్నారని పలువురులో గుసగుసలు వినిపిస్తున్నాయి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీయే అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని నాయకుల్లో చర్చలు మొదలయ్యాయి ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ లో ఉన్న తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అందరిలో ఆలోచనలు మొదలైనట్లు తెలుస్తుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుదామా లేదా అధికార కాంగ్రెస్ లోకి వెళ్దామా అనే ఆలోచనలో పలువురు మల్ల గుల్లాలు పడుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైతే నేమి గ్రామాలలో మాత్రం నాయకుల హడావుడి జోరందుకున్నట్లు తెలుస్తుంది.

# పేదలు సన్నబియ్యం తినడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు

**– రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తాం**

**– ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్ ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష**

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**

**మాది చేతల ప్రజా ప్రభుత్వం**

**అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది**

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**




గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ఐకేపీ సెంటర్ల పెంచి సులువుగా రైతులు అమ్ముకునేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోల్లుధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్ ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష తరుగు, తాలు పేరుతో కోతలు లేవు.. గతంలో ప్రతి క్వింటాకు 7 నుంచి 10 కేజీల వరకు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ.. ఈ దఫా మిల్లర్ల దోపిడీ పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడంతో కోతలకు మిల్లర్ల స్వస్తి..దీంతో ప్రతి కింటా పై రైతుకు 150 నుంచి 200 రూపాయల వరకు అదనపు లబ్ధి చేకూరేలా పకడ్బందీగా ప్రభుత్వం పని చేస్తుంది రైతులు పంట అమ్ముకున్న ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు.. గతంలో 45 రోజులు పెట్టేది. రైతు ఎంతో వడ్డీ నష్ట పోయేవాడు. కానీ ఇప్పుడు కేవలం 5 రోజుల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది దీంతో రైతుకు వడ్డీ వ్యాపారుల వేధింపులు లేవు. వడ్డీలు కట్టాల్సిన అవసరం లేదు. ఆత్మగౌరవంతో ఇప్పుడు రైతు బతుకుతున్నడు.కేసిఆర్ ప్రభుత్వంలో ఫాసల్ బీమా యోజన లేదు. ఉంటే కనీసం పంట నష్టపరిహారం వచ్చేది. అయినప్పటికీ కాంగ్రెస్ రైతు ప్రభుత్వం కాబట్టి పంట నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ అందిస్తోంది తడిచిన ధాన్యాన్ని సైతం ఈ ప్రభుత్వం సేకరిస్తుంది. గతంలో కల్లాల్లో వరికుప్పలమీద రైతులు గుండె పగిలి చనిపోయారు. కానీ మాది రైతు ప్రభుత్వం అని తెలిసి రైతులు గుండె ధైర్యంతో బతుకుతున్నారు. తెలంగాణలో సన్న వడ్ల సాగును పెంచేందుకు 500 బోనస్. తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించేవారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్నబియ్యాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. అందుకే మనం దొడ్డు వడ్లు అమ్ముకొనుడెంది, సన్న వడ్లు కొనుక్కునుడేంది.. మనమే మనకు అవసరమైనంత సన్న వడ్లను ఉత్పత్తి చేసుకునేందుకు ఈ బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టాము. నాట్లేసుకునే సమయం దగ్గర పడుతుంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన ఈ స్కీమును ప్రవేశపెట్టాము. భవిష్యత్తులో దొడ్డు వడ్లకు కూడా ఈ స్కీములు వర్తింప చేస్తాము. దొడ్డు వడ్లకు 500 రూపాయలు ఇప్పుడు ఇవ్వలేకపోయినా...మూడు నుంచి ఐదు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తూ, మిల్లర్ల ధాన్యం కోతను అరికడుతూ.. ప్రత్యక్షంగా అంతమేరా రైతుకు ఈ ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. అది తెలుసు కనుకనే తెలంగాణ రైతులు నిశ్చింతగా ఉన్నారు. రైతులను కాల్చుకుతిన్న టిఆర్ఎస్ అగ్ర నాయకులు ఇప్పుడు రైతుల పేర నాటకాలు ఆడుతున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని 2020లో కెసిఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మూడేళ్లు అధికారంలో ఉన్న నయా పైసా బోనస్ ఇయ్యలేదు అందుకే కేసిఆర్ ను ఓడగొట్టి రైతులు ఇంట్లో కూర్చోబెట్టారు.ఇది ప్రజా ప్రభుత్వం. ఎక్కడ దుబార చేయకుండా.. కేసిఆర్ అస్తవ్యస్థం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. త్వరలో అన్ని హామీలను నిలబెట్టుకుంటాం.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీల అమలు ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పాము..ప్రారంభించి చూపించాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలను పూర్తి చేసి తీరుతాం మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ బ్లాక్,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

## భూసార పరీక్షలు చేయించి నేల ఆరోగ్యాన్ని కాపాడండి

చేర్యాల,మే 22 అక్షిత ప్రతినిధి: భూసార పరీక్షలు చేయించుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడి,అధిక దిగుబడులను పొందవచ్చని ఇంటర్నేషనల్ మన గ్రోమోర్ లిమిటెడ్ సెంటర్ మేనేజర్ రాజ్ కుమార్ అన్నారు. బుధవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ భూసార ఫలితాల ప్రకారం రసాయనిక సేంద్రియ ఎరువుల సమపాలల్లో, వాడినట్లయితే నేల ఆరోగ్యం మెరుగుపడి అధిక దిగుబడులు పొందవచ్చు అని అన్నారు. అలాగే పంటలలో పురుగుల తెగుళ్ల నివారణ కోసం ముందుగానే సమగ్ర సంరక్షణ చర్యలు చేపట్టినట్లయితే పెట్టుబడి వయ్యాలు తగ్గి అధిక పెట్టుబడులు పొందవచ్చు అని రైతులకు సూచించారు. అనంతరం రైతులు తెచ్చిన మట్టిని పరీక్షించి నివేదికను అందించారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ ఆపరేషన్ మేనేజర్ సురేష్, మార్కెటింగ్ మేనేజర్ కనకయ్య, చేర్యాల మేనేజర్ మధుసూదన్, ఫీల్డ్ ఆఫీసర్ కాటం మురళి, మరియు రైతులు నాగయ్య, యాదయ్య, సంపత్, కొమురయ్య, తిరుపతి రెడ్డి, నరేష్, ప్రశాంత్, రాజశేఖర్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# కేన్స్ చిత్రోత్సవం.. ఓ మరువలేని అనుభూతి

## నటి కియారా అద్వానీ వెల్లడి

'కేన్స్ చిత్రోత్సవాల్లో పాల్గొనడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తానని బాలీవుడ్ నాయిక కియారా అద్వానీఅన్నారు. తనదైన నటనతో మెప్పించే ఈ భామ.. ఇటీవలే కేన్స్ చిత్రోత్సవాల్లో మెరిసి సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన 'ఉమెన్ ఇన్ సినిమా' అంశంపై జరిగిన చర్చా వేదికలో పాల్గొంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వేడుకలోని తన అనుభవాలు, రాబోయే ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తిర విషయాలను కియార పంచుకుంది. కేన్స్ చిత్రోత్సవాలకు హాజరవ్వడం సంతోషంగా ఉంది. నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఇది నా కెరీర్‌లోనే ఎంతో మధురమైన జ్ఞాపకంగా ఉండిపోతుంది. దాదాపు 20ఏళ్ల క్రితం నా కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకకు హాజరయ్యాను. చిన్నప్పుడు దీని గురించి ఇంటర్నెట్ ద్వారా తెలుసుకునేదాన్ని. కానీ.. నేను ఒక సెలబ్రిటీగా ఇలాంటి ప్రతిష్ఠాత్మక వేడుకలో పాల్గొంటానని ఆ సమయంలో నాకు తెలీదు. కేన్స్ చిత్రోత్సవం నాకు ఎప్పటికీ మర్చిపోలేని ఒక అనుభవం' అంటూ ఆనందం వ్యక్తం చేసింది. యాక్షన్ చిత్రాల్లో నటించడానికి చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. 'వార్ 2', 'డాన్ 3'లతో ఆ కోరిక నెరవేరబోతుంది. ఇవి నా కెరీర్‌లోనే పెద్ద ప్రాజెక్టులు. ప్రేమకథలు, కామెడీ..ఇలా అన్ని జానర్లలో పనిచేశాను. కానీ చాలా కాలంగా పూర్తిగా యాక్షన్ నేపథ్యంలో సాగే చిత్రాల్లో నటించడం కోసం వేచి చూస్తున్నాను. ఆ అవకాశం ఇప్పుడు వచ్చింది. ఒకానొక సమయంలో 'షేర్షా' సినిమాలో నేను భాగమైనప్పుడు.. 'ఓ మై గాడ్ ఇదొక యుద్ధానికి సంబంధించిన యాక్షన్ చిత్రం. ఇలాంటి ప్రాజెక్టుల్లో ఈమె నటిస్తుందా..?' అని కొంతమంది నా మీద విమర్శలు చేశారు. కానీ.. ప్రస్తుతం భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న రెండు పెద్ద ప్రాజెక్టులు నా చేతుల్లో ఉన్నాయి. ఈ సినిమాల్లో నన్ను నేను నిరూపించుకోవడమే ముఖ్యం అని తెలిపింది.



# గం.. గం.. గణెళిశా'తో వస్తోన్న ఆనంద్ దేవరకొండ


'గం.. గం.. గణెళిశా'తో ఆనంద్ దేవరకొండ థియేటర్లలో సందడి చేయనున్నారు . ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని ఉదయ్ శెట్టి తెరకెక్కించారు. కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి సంయుక్తంగా నిర్మించారు. ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక కథానాయికలు. ఈ సినిమా ఈ నెల 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు వంశీ పైడిపల్లి, రచయిత విజయేంద్ర ప్రసాద్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. 'దర్శకుడు ఉదయ్ నా దగ్గర పని చేశాడు. అంకిత భావం, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి. ఈ సినిమా తప్పకుండా విజయవంతమవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. బేబీ' ట్రైలర్ జులైలో విడుదల చేశాం. అప్పుడు వర్షం పడింది. ఇప్పుడు మేలో ఈ ట్రైలర్ విడుదల చేశాం. ఇప్పుడూ వర్షం పడింది.



నయన్ సారిక, విజయేంద్ర ప్రసాద్, ఆనంద్

# రామాయణం కోసం ప్రత్యేక శ్రద్ధ

## బంగారు ఆభరణాలనే ఉపయోగించబోతున్న టీమ్

భారతీయ పురాణెళితిహాసం రామాయణం ఆధారంగా నితేష్ తివారి తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ'. రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల చిత్రీకరణ మొదలైన సంగతి తెలిసిందే! భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. దీంట్లో రావణుడి పాత్రధారి ధరించనున్న దుస్తులు, ఆభరణాలు వాడే వస్తువులు అన్నీ నిజమైన బంగారంతో తయారు చేసినవే వినియోగించనున్నట్లు సమాచారం. ఎందుకంటే రావణుడు స్వర్ణ నగరమైన లంకకు అధిపతి. ఆయన ధరించిన వస్త్రాలు కూడా పసిడి మయమేనని ఇతిహాసాల్లో చెప్పారు. అందుకే సినిమాలోనూ ఆ పాత్రను అలాగే చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో యశ్ ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. దీన్ని భారతీయ భాషలతోపాటు పలు విదేశీ భాషల్లోనూ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాను.






# సుధీర్ బాబు హరోంహర విడుదల వాయిదా



సింగిల్ స్ర్కీన్ సినిమా హాల్స్ కొన్ని రోజులపాటు మూసి వేస్తున్నామంటూ ఒక పక్క ప్రకటనలు వస్తుంటే, ఇంకో పక్క, సుమారు ఒక అరడజను సినిమాలు మే 31న విడుదల చేస్తున్నామంటూ ప్రకటించారు. ఆలా ప్రకటించిన వాటిలో సుధీర్ బాబు నటించిన 'హరోం హర' సినిమా కూడా వుంది. జ్ఞానశేఖర్ ద్వారక ఈ చిత్రానికి దర్శకుడు, మాళవిక శర్మ కథానాయికగా నటించింది. సునీల్ ఒక ముఖ్య పాత్రలో నటించారు. చిత్తూరు నేపథ్యంలో జరిగిన ఒక పీరియడ్ డ్రామా ఇది. సుధీర్ బాబు, తన మామయ్య కృష్ణ గారి పుట్టినరోజు అయిన మే 31 సందర్భంగా ఈ సినిమా విడుదల చేద్దామని ముందుగా అనుకున్నారు. అయితే ఇప్పుడు ఆ తేదీకి విడుదల చెయ్యలేకపోతున్నామని, జూన్ 14 కి విడుదల వాయిదా వేశామని చెపుతున్నారు. మే 31 మిస్ అయినందుకు ఒక పక్క బాధగా వున్నా, జూన్ నెలలో విడుదల చేస్తున్నందుకు తనకి బాగా కలిసి వచ్చిన నెల అది అని చెపుతున్నారు సుధీర్ బాబు. ఎందుకంటే తన సినిమాలు 'సమ్మోహనం', 'ప్రేమ కథా చిత్రం' ఈ జూన్ నెలలోనే విడుదలై మంచి విజయాలు సాధించాయని చెపుతున్నారు. ఇప్పుడు ఈ 'హరోం హర' కూడా ఈ జూన్ 14న విడు దలై తనకి మంచి విజయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నట్టుగా చెపుతున్నారు

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

## ఎమ్మెల్యే బత్తుల, ఎస్ఎఫ్సి చైర్మన్ ముత్తినేని





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని మిర్యాలగూడశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తో కలసి ప్రముఖ విద్యావేత్త , స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వికలాంగుల కాంగ్రెస్ సెల్ చైర్మన్ ముత్తినేని వీరయ్య కోరారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో పోటీ పరీక్షల అభ్యర్థులతో వారు మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ లు పట్ట భద్రుల ద్రోహులన్నారు.పట్టభద్రుల ఆత్మబంధువు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్ననీ అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో దాదాపు గత 20 ఏండ్లలో 28 వేల మందికి పైగా పట్టభద్రులకీ కాంపిటిటేటివ్ విద్యను అందించానని, వారందరూ తీన్మార్ మల్లన్నకి మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు.దేశంలో కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేసింది కాంగ్రెస్ అని అన్నారు.ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్థామని మోసం చేసింది, బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ 10 ఏండ్లలో ఉద్యోగాలను మార్కెట్ లో కూరగాయలలా మాదిరి అమ్మిందన్నారు .బిఆర్ఎస్ కి పట్టభద్రుల ఓటు అడిగే నైతిక హక్కు లేదని చెప్పారు. కావున మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెసు పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపిద్దామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు.

## మాదిగ సంఘాల మహాకూటమి ఖమ్మం జిల్లా కన్వీనర్ గా కొమ్ము ప్రసాద్




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం హైదరాబాదులోని హబ్సిగూడ సుప్రభాత హోటల్లో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్ మాదిగ అధ్యక్షత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మాదిగ సంఘాలన్నీ మహాకూటమిగా కలుపుకొని ఐక్యతను చాటుతూ జాతికి మేలు చేసే కార్యక్రమంలో భవిష్యత్తులో జాతి మనుగడ కోసం బాధ్యత కలిగిన వ్యక్తులను ఏర్పాటు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వంతో జాతి అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహించే పథకాలను ముందుకు నడిపించుటకు తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ముందు వరుసలో ఉంటుందని తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కులం మాదిగ జాతి మాత్రమేనని జాతి అభివృద్ధి కోసం మహాకూటమి కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర సమీక్ష సమావేశంలో రాష్ట్ర సలహాదారులుగా అదేవిధంగా వివిధ జిల్లాల సమన్వయకర్తలను నియమించడం జరిగింది. ఖమ్మం జిల్లా సమన్వయకర్తగా నకరికంటి సంజీవరావు మాదిగ కొమ్ము ప్రసాద్ మాదిగ రామకృష్ణ మాదిగను నియమించారు. ఈ సందర్భంగా కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు జిల్లా సమన్వయకర్త పదవి ఇచ్చినందుకు ముందుగా రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్ మాదిగ కి శుభాకాంక్షలు తెలిపారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆ పదవికి న్యాయం చేస్తానని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని బందనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనాల రాములు కొన్ని రోజుల క్రితం మరణించగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాసటి కిషన్ రావు మాజీ సర్పంచ్ కౌడగాని ఉమా- యాదగిరి ముఖ్య నాయకులు సుదర్శన్ రెడ్డి, కృష్ణయ్య,రమేష్, రవి, బిక్క బాబు, నాగరాజు, రమేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పరిశీలన...

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, జిల్లాలోని పాలకుర్తి మండలంలోని కేజీబీవీ, ఎన్టీఆర్ నగర్ ఎంపీపీఎస్, లింగాల ఘనపురం మండలంలోని నవాబుపేట, పటేల్ గూడెం ఎంపీపీఎస్ లు, కొడకండ్ల మండలంలోని నీలిబండ తండా ఎంపీపీఎస్ పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లను పర్యవేక్షించి, తగిన సూచనలు చేశారు. అలాగే వాష్ ఏరియాలోని ట్యాప్ లను సరైన విధంగా అమర్చాలని సిబ్బందిని ఆదేశించారు. తరగతి గదుల్లోని ఫ్యాన్ లు, లైట్ లు, తదితర మౌలిక వసతులపై ఆరా తీశారు. ఎటువంటి అలసత్వం తగదని, ఏఏపీసీ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీఈఓ రాము, డీఆర్డీఓ మొగులప్ప, సంబంధిత మండల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

పలుకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బుధవారం నాడు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలువురిని పరామర్శించారు. మండలంలోని జయరాం తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గూగులోతు శంకర్ నానమ్మ గుగులోతు మారోని ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, పానిస్ తండాకు చెందిన భూక్య సుమలత ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మరియు తిరుమల పల్లి గ్రామానికి చెందిన ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో గాయపడగా వెంకన్న స్వగృహంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి సోమనాథ్ ఆలయం చైర్మన్ కృష్ణమాచార్యులు మండల ఎస్ఎస్సి అధ్యక్షుడు చిర్ర మల్లయ్య మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమార్ స్వామి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి మహమూద్ ముఖ్య నాయకులు కృష్ణారెడ్డి, వల్లపు కుమార్, ఉల్లంగుల నర్సయ్య భూక్య సమ్మయ్య, సుదర్శన్ రెడ్డి, రామ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసయ్య, ఈ రెడ్డి నరసింహారెడ్డి, నరోత్తం రెడ్డి, మచ్చ రమేష్, గారె బిక్షపతి, ఎండి ఉస్మాన్, భూక్య పరమేష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం...

### జనగామ ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 27వ తేదీన జరగనున్న ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఏర్పాట్లను చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై అదనపు రాష్ట్ర ఎన్నికల అధికారులు సర్ఫరాజ్, లోకేష్ కుమార్ లతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ... జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 23,419 మంది ఉన్నారని, పురుష ఓటర్లు 14,915 మంది ఉండగా, మహిళా ఓటర్లు 8,503 మంది, ఇతరులు ఒకటిగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను జనగామ, ఘనపూర్ (స్టేషన్) డివిజన్ ల పరిధిలో 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, విద్యుత్, ఫర్నీచర్, లతో పాటు త్రాగునీరు, వైద్య శిబిరం, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఓటర్లకు తెలిపామన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రంలో దివ్యంగుల(గ్రుడ్డి వారితో) ఒకరిని తోడుగా అనుమతించాలన్నారు. 800 ఓటర్లు పైగా ఉన్న పోలింగ్ కేంద్రానికి 2 బ్యాలెట్ బాక్స్ లను ఇవ్వాలన్నారు. ఈ నెల 24వ తేదీన పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ నిర్వహించాలన్నారు. అలాగే అదే రోజు పోలింగ్ సామగ్రిని అందజేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు దేవరాయి కొమరయ్య, డీఎస్. వెంకన్న, జిల్లా నోడల్ అధికారులు నరేంద్ర, ఈ.డి.ఎం. దుర్గారావు, ఎన్నికల విభాగం అధికారి శ్రీనివాస్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి ..ఎస్ఐ మోహన్ బాబు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ఆటో రిక్షా డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ ఎస్ఐ మోహన్ బాబు యాదవ్ కోరారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో ఆటో రిక్షా డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలువురు డ్రైవర్లు యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని, వాహనం పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ అన్ని వెంట ఉంచుకోవాలని కోరారు. ఓవర్ లోడ్ ఉంటే తగు చర్యలు తప్పవన్నారు. పట్టణ ప్రధాన రోడ్లపై ఎక్కడ బడితే అక్కడ ఆపవద్దన్నారు. అసాంఘిక శక్తులు, అపరిచితులకు ఆటోలో తీసుకోవద్దని సలహా ఇచ్చారు. ఆటో నిలిపేందుకు సూచించిన ప్రదేశాల్లోనే నిలపాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మన్ సింగ్, కోడైరెక్క కిరణ్ కుమార్, సుమన్ నాయక్ లున్నారు.



## సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రజలు, విద్యార్థులు, యువకులు వారికి కావలసిన సర్టిఫికెట్ల కోసం ఒకేసారి కాకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం పట్టణంలో కళాశాలలు, పాఠశాలల త్వరలో ప్రారంభమవుతాయని అందరూ ఒకేసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, దాంతో పని ఒత్తిడి వల్ల ఆలస్యమయ్యే అవకాశముందన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాల కోసం సర్టిఫికెట్లు అవసముంటాయని వారు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సకాలములో ఇచ్చే అవకాశం ఉంటూందన్నారు. అందరు సహకరించాలని కోరారు.

## పెండింగ్ రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

### ...బిసి సంక్షేమ సంఘం నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ బకాయిలు రూ.7,500 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని సచివాలయంలోని ఆర్థిక శాఖ పేషీలో వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు కోసం ఎదురు చూస్తున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగులో ఉన్న బకాయిలు విడుదల చేయాలన్నారు. అటు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు మాత్రం పూర్తి ఫీజు చెల్లిస్తేనే విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవి, కిరణ్ పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
గురువారం, 23 మే 2024 పేజీలు : 8



**విద్యతో పాటు విజ్ఞానవంతుల్ని గెలిపించాలి..**



వార్త 3లో

# సిఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సిఎంఆర్ ) లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో రైస్ మిల్లర్లతో 2023- 24 వానాకాలం, యాసంగి కస్టం మిల్లింగ్ రైస్ పై సమీక్షించారు.2023- 24 వానకాలానికి సంబంధించిన సీఎంఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కాగా జిల్లాలో వానకాలంలో మిల్లర్లకు ప్రభుత్వం 3,22,754 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వగా, 216816 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలో ఇవ్వాల్సి ఉంది . ఇందుకు గాను మిల్లర్లు లక్ష4 వేల451 మె. టన్నుల బియ్యం ఇచ్చారు.




వార్త 3లో

## 1104 ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు



వార్త 8లో

## హంస వాహనంపై హనుమాన్ నగర సంకీర్తన



వార్త 8లో

## తెలంగాణ వాసికి అంతర్జాతీయ పురస్కారం



మరో ప్రతిష్టాత్మక వర్శిటీ నుంచి డాక్టరేట్ కు ఎంపికైన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

ఈనెల 25న హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో ప్రదానం చేయనున్న నిర్వాహకులు

హర్షం వ్యక్తం చేసిన జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు

వార్త 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

- కొనుగోలు కేద్రలలో సౌకర్యాలు పరిశీలన
- రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి



వార్త 2లో

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీఆర్ఎస్ నేత



వార్త 2లో

## ఎంవీ భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి వేడుకలు...



వార్త 8లో

# తెలంగాణ వాసికి అంతర్జాతీయ పురస్కారం

## మరో ప్రతిష్టాత్మక వర్సిటీ నుంచి డాక్టరేట్ కు ఎంపికైన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

## ఈనెల 25న హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో ప్రదానం చేయనున్న నిర్వాహకులు

## హర్షం వ్యక్తం చేసిన జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు మరో ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. వినూత్న ఆలోచనలు, ప్రతిభ, సృజనాత్మక విభాగంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్టు అమెరికన్ ఈస్ట్ కోస్ట్ యూనివర్శిటీ నిర్వాహకులు డాక్టర్ పవన్ కుమార్ భూట్, డాక్టర్ వెంకట కే. గంజాం ప్రకటించారు. ఈనెల 25న హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్టు ఈమేరకు వారు ఆహ్వాన పత్రం ద్వారా వెల్లడించారు. అమెరికన్ ఈస్ట్ కోస్ట్ యూనివర్శిటీ తమ అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

### సేవల ద్వారా గుర్తింపు పొందిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్....

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలో ప్రజా వైద్యుడిగా, పేదల డాక్టర్ గా డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ విశేష గుర్తింపు పొందారు. జనయేత్రి ఫౌండేషన్ ను స్థాపించి పొరుగు రాష్ట్రాల్లోనూ తన సేవలను విస్తరించిన అనతి కాలంలోనే ఆయన ఈ పురస్కారానికి ఎంపిక కావడం గమనార్హం. మానవ హక్కుల సాధనలో అవిరామంగా కృషి చేయడంతో పాటు సమాజ అభ్యున్నతి కోసం నిస్వార్థ సేవలను నిర్వర్తిస్తున్నారు. ఓ వైపు వైద్య వృత్తిలో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే తన సమయంలో సింహభాగం సామాజిక సేవా కార్యక్రమాల కోసం సద్వినియోగం చేస్తున్న డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ వంటి సోషల్ వర్కర్స్ సమాజానికి అవసరం. ఎంతో నిస్వార్థ సేవలకు నిలువెత్తు నిదర్శనంగా ఆయన సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజాసేవే తన అభిమతంగా భావించి ఎందరో నిరుపేదలకు తన శక్తివంచన మేరకు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ సేవలందించారు. ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం కోసం రక్తదాతల ప్రత్యేక వాట్సాప్ గ్రూపు నిర్వహించడం ఆయన సామాజిక సేవా సుగుణానికి అద్దం పడుతున్నాయి. అన్ని కాలాల్లో ఆయన సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నా యంటే ఆయనకు అల్లా దీవెనలు మెండుగా ఉన్నా యి. మండుటెండల్లో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం, ఎముకలు కొరికే చలిలో నిర్భాగ్యులకు దుప్పట్లు పంపిణీ, వానాకాలంలో కడు పేదలకు, యాచకులకు ఆహారం పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు ఎల్లప్పుడూ అందరి హృదయాల్లో నిలిచిపోతాయి.

### డాక్టరేట్ కు ఎంపికవడం అదృష్టంగా భావిస్తున్నా...

తన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టరేట్ కు ఎంపిక చేసిన అమెరికన్ ఈస్ట్ కోస్ట్ యూనివర్శిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ అవార్డు స్వీకరణ అనంతరం తన బాధ్యత మరింత పెరుగనుందని తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. నిండు నూతనోత్సాహంతో ఇంకా బాగా కష్టపడి సమాజ అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు. తన అమ్ముల పొదిలో మరో అవార్డు వచ్చి చేరిందని, ప్రతిష్టాత్మక డాక్టరేట్ పురస్కారం తనను వరించడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉన్నదని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీఆర్ఎస్ నేత

## ఆస్పత్రిలో పరామర్శించిన నల్లమోతు సిద్దార్థ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని 5వ వార్డు – హౌజింగ్ బోర్డు కాలనీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్నాటి జానకిరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. డాక్టర్స్ కాలనీలోని శ్రీసాయి ఆర్థోకేర్ ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ....శ్రీసాయి ఆర్థోకేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జానకిరెడ్డిని పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్య సేవలు గురించి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. జానకిరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సిద్దార్థ వెంట మన్నెం శ్రీనివాస్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు నంద కిషోర్ యాదవ్, రెడబోతు సంతోష్ రెడ్డి, జన్నపాల కిరణ్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

## – కొనుగోలు కేద్రలలో సౌకర్యాలు పరిశీలన

## – రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**



ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, తో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ తుది దశకు చేర్చారని అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించారు. ఆలస్యంగా పంట దిగుబడులు చేతికి అందిన ప్రాంతాల్లో ఇంకనూ సుమారు 23 చోట్ల కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, ఆర్.ఐలను నియమించి మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని, ఇప్పటికే ధాన్యం సేకరణ పూర్తయిన కేంద్రాలలో పని చేసిన హమాలీల సేవలను అవసరమైన కేంద్రాలలో వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీఎస్ఓ చంద్రప్రకాశ్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్, డీసీఓ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# అభిమానులు, పార్టీ నాయకుల మధ్య ఘనంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మ దిన వేడుకలు.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గము అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు అల్విన్ కాలనీ డివిజన్ గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన జన్మదిన వేడ్డుకల్లో పాల్గొని వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియచేసారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, బాలింగ్ యాదగిరి గౌడ్,యువ నాయకులు రామకృష్ణ గౌడ్, ప్రభాకర్, నవీన్ రెడ్డి,నవాజ్,సయ్యద్,రవి తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో పాటు విజ్ఞానవంతుల్ని గెలిపించాలి..

## ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్అభ్యర్థి రాకేష్ రెడ్డి..

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిది మోసగించే గొంతుక..

## బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా.. ప్రజల్లో లేనట్టే..

## కాంగ్రెస్, బీజేపీ రెండు యువతను మోసగించిన పార్టీలే..

## యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలయింది..

## ఈ ఎన్నికల్లో బీ ఆర్ఎస్అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఖాయం..

## మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదేశ్ రెడ్డి.



## తెలివైన ఓటు రాకేష్ రెడ్డికే వెయ్యాలి : మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్..



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 27న జరుగనున్న నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యతో పాటు విజ్ఞానవంతుడైన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి నే గెలిపించాలని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు గుంటకండ్ల జగదేశ్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సూర్యపేట జిల్లా కేంద్రంలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో కలిసి ప్రచారం నిర్వహించి.. గ్రంధాలయంలో పాఠకులతో మాట్లాడారు. అలాగే బూత్ లెవల్ ఇంచార్జ్ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకగా నిలిచేందుకు ఉన్నత విద్యావంతుడు, సమస్యలపై పోరాడేతత్వం ఉన్న పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఇన్నేళ్ళుగా ప్రశ్నించే గొంతుక అన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మోసగించే గొంతుకగా మారాడని ఎద్దేవా చేశారు. ఓ యూట్యూబ్ ఛానల్ ముసుగులో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డ మల్లయ్య బాగోతం ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. ఇంకా ఆయన మీద ఉన్న కేసుల్లో అత్యధికంగా మహిళలు పెట్టినవే అన్నారు. వాటిని ఏదో ఉద్యమాల కేసులైనట్టు గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ దక్కడం కష్టమే అన్నారు. ఇక బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నప్పటికి ప్రజల్లో మాత్రం లేనట్టే అన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనపడి తరువాత అడ్రస్ కూడా లేకుండా పోయి మళ్ళీ ఇప్పుడు వచ్చి ఆయనేదో చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మాయమాటలు, నెరవేర్చలేని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్, బీజేపీ రెండు యువతను మోసగించిన పార్టీలే అన్నారు. ప్రస్తుతం యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలయిందని.. ఈ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత తమ తెలివైన, విలువైన ఓటును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి వేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కోరారు. కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు యువతను మోసగించిన పార్టీలేనని.. ఓ పార్టీ దేవుని పేరుతో రాజకీయాలు చేస్తుందని.. మరో పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితిలో ఉందన్నారు. అందుకే ఆరెండు పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. నిరుద్యోగులు, యువత సమస్యలు పరిష్కరమవ్వాలంటే ప్రశ్నించే గొంతుకైనా రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాసు గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమల్ల అన్నపూర్ణమ్మ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సిఎంఆర్ ) లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో రైస్ మిల్లర్లతో 2023- 24 వానాకాలం, యాసంగి కష్టం మిల్లింగ్ రైస్ పై సమీక్షించారు. 2023- 24 వానకాలానికి సంబంధించిన సీఎంఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కాగా జిల్లాలో వానకాలంలో మిల్లర్లకు ప్రభుత్వం 3,22,754 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వగా, 216816 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలో ఇవ్వాల్సి ఉంది .ఇందుకుగాను మిల్లర్లు లక్ష4 వేల451 మె. టన్నుల బియ్యం ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కిన 1,16,365 మె. ట సీఎంఆర్ ను సైతం వెంటనే చెల్లించాలని, ఇందుకుగాను సీఎంఆర్ చెల్లించే విధానాన్ని వేగవంతం చేయాలని అన్నారు. కొందరు మిల్లర్లు 40 శాతం కన్నా తక్కువగా ఉన్నారని అలాంటివారు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతన చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 15 రోజుల్లో పురోగతి కనిపించాలని అన్నారు. సీఎంఆర్ విషయంలో మిల్లర్లు సీరియస్ గా ఉండాలని అన్నారు. 2023-24 యాసంగికి సంబంధించి ఇప్పటివరకు మిల్లర్లు 29812 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని, తక్కినది సైతం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. యాసంగి సిఎంఆర్ ను వేగవంతం చేయాలని ఆమె చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,, ఎఫ్ సి ఐ జిల్లా మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ ,ఎఫ్ సి ఐ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. మిల్లర్ల ప్రతినిధులు మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు సీఎంఆర్ డెలివరీని ఎక్కువ మొత్తంలో చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

# బి ఆర్ ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు ఘన స్వాగతం...

**శాలువా కప్పి సన్మానించిన ధర్మపురి శ్రీనివాస్...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలోని ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వరరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా ఇన్చార్జిగా వచ్చిన సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యని శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా మేము కలవడం జరిగింది. జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, ఏం డి ఫయాజ్, కొలనుపక శివ, సోషల్ మీడియా తుంగ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# సమాజసేవే ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ లక్ష్యం

## ఐవివో ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో సింగారం రోడ్డుకు మరమ్మతులు చేయించడం అభినందనీయం

## విద్యార్థుల్లో దేశభక్తిని సమాజ సేవను పెంపొందించేందుకు ఐ వి ఓ కార్యాచరణ....ఐవివో రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యమూర్తి అరుణ్

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా నా సతీమణి రోడ్డు కు మరమ్మతులు చేయించాలని అడిగిన కోరిక మేరకు 2లక్షల సొంత డబ్బుల తో మరమ్మతులు చేయించా ....ఐవివో జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన చౌదరి





**కోదాడ అక్షిత ప్రతినిధి**

సమాజ సేవే ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ లక్ష్యమని ఆ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యమూర్తి అరుణ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని లాన్స్ నాయక్ గోపయ్య చారి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత తరం విద్యార్థుల్లో దేశభక్తి కరువైందని ఐ వి ఓ పక్షాన కళాశాల విద్యార్థుల్లో సామాజిక సేవ దేశభక్తి పెంపొందించడానికి కార్యచరణ రూపొందించామన్నారు. కోదాడ నుండి సింగారం వెళ్లే రోడ్డు గత కొన్నేళ్లుగా మరమ్మతులకు గురై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఐ వి ఓ జిల్లా అధ్యక్షులు,స్టేట్ కోఆర్డినేటర్ విశ్రాంత సైనిక అధికారి గుండా మధుసూదన చౌదరి సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించడం అభినందనీయం అన్నారు. సైన్యంలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన సైనికులచే ఏర్పడిన తమ స్వచ్ఛంద సంస్థ సమాజ సేవ పై ఆసక్తి ఉన్న యువతను భాగస్వాములు చేసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన చౌదరి మాట్లాడుతూ 2022లో ప్రారంభమైన సింగారం రోడ్డు పనులు నేటి వరకు పూర్తి కాలేదు అన్నారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించేందుకు అధికారులకు పలుమార్లు విన్నవించిన పనులు పూర్తి కాలేదన్నారు రోడ్డుపై గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో తన వివాహ వార్షిక వేడుక సందర్భంగా తన సతీమణి ఐ వి వో ఉమెన్స్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కానుకగా కోరగా 48 గంటల్లో రెండు లక్షల పైగా సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మతులు చేయించానని సమాజసేవ తమ కర్తవ్యం అన్నారు రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత లేవని రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైపు లీకేజీ కారణంగా రోడ్డుపై నీళ్ళు నిలుస్తున్నాయని ఆ శాఖ అధికారులు నిర్వహణ బడ్జెట్ తో ఎందుకు పనులు పూర్తి చేయించడం లేదని ప్రశ్నించారు రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన ఎంబి బుక్ సంబంధిత అధికారులు వెల్లడించాలన్నారు పత్రికల ద్వారా రోడ్డు సమస్యను ఐ వి ఓ పక్షాన వెలుగులోకి తెస్తుకున్నట్లు తెలిపారు. అనంతరం గోపయ్య చారి విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు ఈ సమావేశంలో యూత్ వింగ్ ప్రెసిడెంట్ పి సత్యబాబు పాటరన్ జగనీ ప్రసాద్ నాగేశ్వరరావు యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ రావు పిఆర్వో రమేష్ ఉమెన్ సేవింగ్ వైస్ ప్రెసిడెంట్ గుండా లక్ష్మి సభ్యులు కుమారి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లాలో విషాదం

## -కారులో డోర్ పడి ఊపిరాడక మూడేళ్ల చిన్నారి మృతి



**భద్రాద్రి/ అక్షిత బ్యూరో :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయి గూడెంలో విషాదం చోటు చేసుకుంది. కార్ డోర్స్ ఆటోమేటిక్‌గా లాక్ కావడంతో ఊపిరాడక మూడేళ్ల చిన్నారి మృతిచెందింది. మడకం సాయి లిఖిత దంపతుల కుమార్తె కల్నిష ఇంటి ఆవరణలో ఆడుకుంటూ కారులోకి ఎక్కింది. కాసేపటికి కారు డోర్స్ ఆటోమెటిక్‌గా లాక్ కావడంతో అందులోనే చిన్నారి కల్నిష ఉండి పోయింది. చిన్నారి కనిపించడం లేదని వెతుకుతున్న తల్లిదండ్రులు కారులో పడి ఉన్న చిన్నారి ని చూసి అద్దాలు పగల గొట్టారు. చిన్నారిని బయటకు తీసుకురాగా అప్పటికే మృతి చెందింది. చిన్నారి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి పై ఆరోపణలు అవాస్తవం.....

## రాజకీయ లబ్ధి కోసమే ఉత్తమ్ పై ఆరోపణలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బిజెపి ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు కోదాడ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిస్వార్ధంగా, నీతి, నిజాయితీతో ప్రజలకు సేవ చేస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి పై రాజకీయ లబ్ధి కోసం బిజెపిఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిఆరోపణలు చేస్తున్నారన్నారు. సైన్యంలో సైనికుడిగా పనిచేసి ప్రజాసేవ కోసం రాజకీయాలకు వచ్చి ఆరుసార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపీగా,రెండుసార్లు మంత్రిగా నిస్వార్ధంగా పనిచేస్తూ మచ్చలేని నాయకుడిగా ఉత్తమ్ కు పేరు ఉందన్నారు. ప్రజల్లోకాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ధ్వజం ఎత్తారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో నిందలు వేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకే తాను ముక్కలు అని విమర్శించారు. నిరాధారమైన ఆరోపణలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి అధ్యక్షులు ముత్తవరపు. పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, కౌన్సిలర్ గంధం. యాదగిరి,శివయ్య, ధావల్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం సత్తా మరోమారు నిరూపించాలి

## -నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఖమ్మం సత్తా ఏంటో మరో మారు నిరూపించాలని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఇండియా కూటమి పార్టీలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ ఒకటేనని ఇద్దరిలో ఎవరు గెలిచినా పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావానీ గత పది ఏళ్లుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొవడం జరిగిందని పేపర్ లీకేజీలు భోగస్ ఉద్యోగ నియమాకాలు బీఆర్ఎస్ పాలనలో చరిత్ర సృష్టించాయని గుర్తు చేశారు. పట్టభద్రులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలుచున్న తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థికి వేసి మల్లన్నును గెలిపించాలని కోరారు.అనంతరం ఆప్ పార్టీ తిరుమలరావు సిపిఎం పార్టీ యర్రా శ్రీకాంత్ సిపిఐ తాటి వెంకటేశ్వరరావు టిడిపి నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్ టీజేఎసి పార్టీ జల్లిపిల్లి రవి లు మాట్లాడుతూ ఇండియా కూటమి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులు ఎంతో విజ్ఞత కలవారని వారికి ఎవరు ప్రతినిధిగా ఉంటే న్యాయం జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ తోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతుందని అన్నారు. ఏ అధికారం లేనప్పుడే ప్రజా సమస్యలపై పోరాడిన నికార్సైన వ్యక్తి మల్లన్న అని అధికారం ఉంటే ప్రజా సమస్యలపై ఎంత దూరం అయిన పోగల సమర్ధ నాయకుడు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా యువత కు అన్ని హామీలు నెరవేరేలా కృషి చేస్తా అని అన్నారు.పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు రెండవ నెంబర్ దగ్గర 1 అని రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి ఉచితంగా ఇచ్చే యూనిఫామ్‌లపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేస్తూనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు .బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని డి ఆర్ డి ఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సి హెచ్ ప్రియాంక తో కలిసి కలెక్టర్ స్కూల్ యూనిఫామ్ కుట్టుతున్న తీరుపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 11,576 యూనిఫామ్ లు కుట్టి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం లో ఉన్నామని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు 100 శాతం పూర్తి చేసి యం ఈ ఓ ల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే 41,427 మంది విద్యార్థులకు మొదటి జత పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇప్పటి వరకు జరిగిన ప్రొగ్రేస్ పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి మహిళ సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. దాన్యం కోనుగోలు లో కూడా బాగా పనిచేశారనీ ట్యాబ్ ఏంట్రి బాగా చేసి రైతుల ఖాతాలో డబ్బులు కూడా అతి తక్కువ సమయంలో పడ్డాయని కలెక్టర్ అందర్నీ అభినందించారుఈ సమావేశం లో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డి ఇ ఓ ఆశోక్,అడిషనల్ డిఆర్డిఓ సురేష్, డి పి యం లు, ఏ పి యం లు,స్కూల్ కో ఆర్డినేటర్లు,హెడ్ మాస్టర్లు, ఎస్ హెచ్ జి మహిళా సంఘ సభ్యులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 02 న కెసిఆర్ ను ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి సర్కారు...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ వచ్చిన పదేం డ్లకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రేవంత్ సర్కారుకు ప్రభుత్వపరంగా ఇదే తొలి పండుగ. దీంతో ధూమ్ ధామ్ గా వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అవతరణ దినోత్సవాన్ని పరేడ్ గ్రౌండ్ లో పదివేల మందితో ఘనంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేయనుంది. రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం రావడంతో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణంచింది. వేలాదిమంది ఉద్యమించి నా, ప్రధాన ఉద్యమకారు డిగా, తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు పేరు ఉంది. కాబట్టి తెలంగాణ అవ తరణ దినోత్సవం రోజు సోనియాతోపాటు కేసీఆర్ ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం పంప నున్నట్టు సమాచారం...

# మేడారంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రత్యేక పూజలు

**తాడ్వాయి,అక్షిత ప్రతినిధి**

తాడ్వాయి మండలం మేడారం'లోని సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శనం చేసుకొని స్థానిక పట్టభద్రులందరిని కిషన్ ఆధ్వర్యంలో కలిసి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించగలరని తెలియజేశారు.ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో అవిశ్రాంతంగా కృషి చేసిన తీన్మార్ మల్లన్న'కు పట్టం కట్టాలని, పెద్దల సభకు ఎంపిక చేయాలని పట్టభద్రులందరిని వేడుకుంటున్నాను. అలాగే ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు'లో భాగంగా తీన్మార్ మల్లన్న పోరాటం అనేది వర్ణనాతీతం. కావున మేధావులారా, పట్టబద్రులారా మీరందరూ ఒకసారి ఆలోచించి మీ తరుపున నిలబడి, కలబడే ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారలమ్మ పూజారి కాక కిరణ్, తీన్మార్ మల్లన్న టీమ్ తాడ్వాయి మండల సభ్యులు రాసల సురేష్, సురేందర్ సింగ్, జాలిగపు జంపన్న, కాక రంజిత్, పోలబోయిన సురేష్, మహేష్, చెర్ప రవీందర్, గజ్జెల రాజశేఖర్ , చెర్ప నేతాజీ, కడారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాల కట్టడికి 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు

**-దుకాణాల్లో ఏజెంట్లు మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు**

**-నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు**

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.నకిలీ కల్తీ విత్తనాల రవాణా విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ విత్తన కార్పొరేషన్ పోలీసు బలగాలతో 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన దుకాణాలలో ఏజెంట్లు మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ప్రధానంగా గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్దానిక పోలీస్ స్టేషన్ కు కాని మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు విక్రయించాలని ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్టు తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. నగరంతో పాటు మండలల్లో టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ వుంటుందన్నారు.

# ప్రజల ఇబ్బందుల దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**



చిన్నపాటి వర్షాలకే స్థానికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నా యని మన్సూరాబాద్ డివిజన్, ఆగమయ్య నగర్ కాలనీలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యటించి స్థానికంగా కాలనీ వాసులు ఎదుర్కొం టున్న. సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వర్షాలకే విజయవాడ నేషనల్ హైవే రోడ్డుకు అగమయ్య నగర్ కాలనీ నుండి గణేష్ నగర్ వరకు ఉన్న కాలనీలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన హెచ్ ఎండబ్ల్యూ ఎస్, ఎస్ బి, ఆర్ అండ్ బి శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి పరిధి యొక్క పనులు చేయాలని కోరారు. జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లకు జిహెచ్ఎంసి బిల్లులు చెల్లించరు, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ , ఎస్ అండ్ బి నిధుల కొరత, ఆర్ అండ్ బి అధికారులు స్థానికంగా ఉన్న సమస్యలను వివిధ శాఖల అధికారులతో సమన్వయానికి సహకరించాలని లేకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారనీ నిర్దిష్టమైన ప్రణాళికలతో పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, యాదయ్య, సతీష్ కుమార్ రెడ్డి, వెంకటచారి, చంద్రశేఖర్, గోవర్ధన్, వెంకటయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు - పసర సీఐ శంకర్



**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుం టామని పసర సీఐ శంకర్ విత్తన పురుగుమందుల వ్యాపారులనుహెచ్చరించారు. మండల పరిధిలో అన్ని విత్తన , పురుగు మందుల వ్యాపారులతో పస్రా ఎస్సై కమలాకర్ పోలీస్ స్టేషన్లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పసర సీఐ శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ లో రైతులు అధిక మొత్తంలో సాగు చేయడం ను దృష్టిలో ఉంచుకొని విత్తన వ్యాపారులు మేలైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, అమ్మిన ప్రతి పాకెట్ కు సరి అయిన బిల్లులు ఉండాలని చెప్పారు.తప్పకుండా తమ దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, నాసిరకం విత్తనాలను, గడువు తీరిన మందులను రైతులకు అమ్మితే ఉపేక్షించేది లేదని,అటువంటి వారిపై ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి పొందిన విత్తన కంపెనీలు అమ్మే విత్తనాలను మాత్రమే మార్కెట్ లోకి తేవాలని , బోగస్ కంపెనీలు అమ్మే వాటిని ప్రోత్సహించ కూడదు అని , అన్ని రకాల పరీక్షలు విజయవంతం అయిన వాటిని మాత్రమే రైతులకు చేర్చడం విత్తన వ్యాపారుల బాధ్యత అని తెలియచేసారు.

# క్షేత్రస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పరిశీలన...

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, జిల్లాలోని పాలకుర్తి మండలంలోని కేజీబీవీ, ఎన్టీఆర్ నగర్ ఎంపీపీఎస్, లింగాల ఘనపురం మండలంలోని నవాబుపేట, పటేల్ గూడెం ఎంపీపీఎస్ లు, కొడకండ్ల మండలంలోని నీలిబండ తండా ఎంపీపీఎస్ పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లను పర్యవేక్షించి, తగిన సూచనలు చేశారు. అలాగే వాష్ ఏరియాలోని ట్యాప్ లను సరైన విధంగా అమర్చాలని సిబ్బందిని ఆదేశించారు. తరగతి గదుల్లోని ఫ్యాన్ లు, లైట్ లు, తదితర మౌలిక వసతులపై ఆరా తీశారు. ఎటువంటి అలసత్వం తగదని, ఏఏపీసీ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీఈఓ రాము, డీఆర్డీఓ మొగులప్ప, సంబంధిత మండల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి....

## బిజెపి జనగామ నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజు బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని మండల కేంద్రంలో ఎంపీడీవో, ఎమ్మార్వో ఆఫీస్ లలో పట్ట బద్రులను కలిసి బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఒకటే పార్టీలో ఉంటూ నిరంతరం ప్రజల కోసం పోరాడుతూ ఉన్న వ్యక్తి ప్రేమందర్ రెడ్డి అని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులు రంగులు మార్చే ఊసరవెల్లి లాగా కండువలు మారుస్తూ ఉన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్సీ నిరుద్యోగులను మోసం చేసిందని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా నిరుద్యోగులను నిండా ముంచుతుందని అన్నారు. కావున పట్టబద్రులు ఆలోచించి బిజెపి పార్టీ బలపరిచిన ప్రేమేందర్ రెడ్డి గారిని మీ మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి , మండల





నాయకులు దొంతుల చంద్రమౌళి, జూకటి గణేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, మండల సీనియర్ నాయకులు కూరెళ్ళ వెంకట్ రెడ్డి, రావుల శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలని నిందించడం నా అజెండ కాదు

## -పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తాను

## -ప్రైవేట్ ఉద్యోగుల సమావేశంలో ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి కోడిరెక్క ఉమా శంకర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం ఊపందుకుంది ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం వారి ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. ఖమ్మం కు చెందిన ప్రవేట్ అధ్యాపకుడు స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కోడిరెక్క ఉమా శంకర్ సైతం ప్రచారంలో దూసుకపోతున్నారు. నిన్న ఖమ్మం నగరంలోని వివిధ పాఠశాలలు కళాశాలలో ప్రైవేటు ఉద్యోగులతో సమావేశమై వారి యొక్క సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ ఎన్నికల్లో నాకు సంపూర్ణ మద్దతును తెలిపి నన్ను గెలిపించేందుకు 23వ సీరియల్ నెంబర్ కోడి రెక్క ఉమాశంకర్ పై మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అన్నారు. గతంలో చాలా సమస్యలపై నాయకులు ప్రభుత్వాలను ప్రశ్నించారని కానీ ఎక్కడా కూడా పూర్తి పరిష్కారం జరగలేదని అన్నారు. అయినా ప్రైవేటు ఉద్యోగుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికో ప్రతిపక్షాలను నిందించడానికో నేను నామినేషన్ వేయలేదని ప్రైవేట్ ఉద్యోగుల బాధలు తెలిసినవాడిగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని. ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తానని సంక్షేమ బోర్డు ద్వారా ప్రైవేటు ఉద్యోగుల యొక్క జీవన విధానం మెరుగుపడుతుందని ఉద్యోగ భద్రత కలుగుతుందని కుటుంబ పోషణ భారం కూడా కొంత వరకు తగ్గే అవకాశం ఉందని తెలియజేశారు. నేటి రాజకీయ వ్యవస్థలో ప్రశ్నించే నాయకుడికంటే పరిష్కరించే నాయకుడు ఈ సమాజానికి అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వాంకుడొతు రాంబాబు శివకృష్ణ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ....

## జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి, గంగాపురం, చిన్నరాంచర్ల, కేసిరెడ్డిపల్లి పీపీసీలు, నర్మెట మండలంలోని వెల్దండ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం, రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి, వెల్ది ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, చిల్పూరు మండలంలోని నష్కల్ పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదన్నారు. ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం బచ్చన్నపేట మండలంలోని ధాన్యలక్ష్మి రైస్ మిల్, నర్మెట మండలంలోని శ్రేష్ఠ రైస్ మిల్, రఘునాథపల్లి మండలంలోని శ్రీనివాస రైస్ మిల్, కంచనపల్లిలోని జేఎంజే, రాజరాజేశ్వరి, నిడిగొండలోని మహాలక్ష్మి రైస్ మిల్లులను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అలసత్వం వహించరాదని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సి ఐ )కి తరలించే సీఎంఆర్ బియ్యం రోజూవారీ లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీఆర్డీఓ మొగులప్ప, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, తదితరులు పాల్గొన్నారు.





# 1104 ఆద్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణా స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆద్వర్యంలో మే డే ఉత్సవాలను రామన్నపేట సబ్ డివిజన్ లో బుధవారం ఘనంగా నిర్వచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి ,జిల్లా సెక్రెటరీ అమర్నాథ్ లు ముఖ్య అతిదులుగా పాల్గొని మాట్లాడుతు ఉద్యోగులు , కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 1104 యునియన్ నిరంతరం కృషి చేస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియాన్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్ చౌటుప్పల్ డివిజన్ సెక్రెటరీ సోమేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీ అశోక్, జాయింట్ సెక్రటరీ యాదయ్య, జిల్లా అదనపు కార్యదర్శి తిరుమలయ్య, డిస్కం లీడర్ శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, భువనగిరి డివిజన్ అధ్యక్షలు షకీల్ బేగ్, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ మల్లయ్య, రామన్నపేట సెకన్ లీడర్ వేణు, వలిగొండ సెక్షన్ లీడర్ రాములు, జాకీర్ హుస్సేన్, మదార్, క్రిష్ణ, శ్రీను, ప్రభాకర్, సురేష్, నరసింహ మహేష్, సైదులు, గోపాల్, రవీందర్, సత్యనారాయణ, స్వామి, వెంకన్న, హరిబాబు, యాదయ్య, దేవేందర్, క్రిష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై హనుమాన్ నగర సంకీర్తన

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రంగశాయిపేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ ఆంజనేయ స్వామి మాల ధారణ ధరించిన హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహంను హంస వాహనంపై (పల్లకి సేవ) నగర సంకీర్తను డప్పు చప్పుళు ళ్ళ, కోలాటాలతో రంగశాయిపేట గ్రామ పురవీధుల గుండా పురాతన దేవాలయాలను అన్నింటిని చుట్టి తిరిగి యథాస్థానానికి తీసుకొని వచ్చారు. సికింద్రాబాద్ వాస్తవ్యులైన పిట్టంపల్లి రామలింగాచారి శ్రీ అయోధ్య బాల రాముల వారి కోసం స్వంత హస్తాలతో తయారు చేసిన పంచలోహ పాదుకలను పల్లకిలో ఉంచి గ్రామ ప్రజల దర్శణార్థం నగర సంకీర్తన చేయడం చాలా ప్రత్యేకతను చాటుకుంది. భారీ సంఖ్యలో పెద్దలు, మహిళలు, పిల్లలు నగర సంకీర్తనలో ఉత్సాహంగా పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామివారిని శ్రీ బాల రాముల స్వామి వారి పాదుకలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి బొలుగొడ్డు సారయ్య, లక్కాకుల రాహుల్, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ స్వాములు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎంవీ భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి వేడుకలు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు ఎంవీ భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారిణి కె. దయానంద రాణి, సూపరింటెండెంట్ టీ. వేదమని, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కూసుమంచి తహాశీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలానికి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహాశీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కూసుమంచి మండలంలో టీఎం33 మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 380 దరఖాస్తులు 15 రిజిస్ట్రేషన్ స్లాట్ లు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్య%శీ%గా భావించి నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కూసుమంచి లోని పిఏసీఎస్ కల్లూరిగూడెం సందర్శించి ధాన్య కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులతో మాట్లాడారు. దాదాపు అందరు సన్నాలే పండించినట్లు సన్నాలకు మంచి ధర వచ్చినట్లు రైతులు కలెక్టర్ కు తెలిపారు. లైసెన్స్ ట్రేడర్లు మిల్లర్లు క్వింటాలుకి రూ. 2600 నుండి 2400 ఇచ్చి కొనుగోలు చేశారని రైతులు సంతోషంగా తెలిపారు. ధాన్య అమ్మకం విషయమై తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని రైతులు అన్నారు. ఎరువుల విషయమై రైతులను అడగగా పెరికసింగారం లో ఎరువుల పాయింట్ ఉన్నట్లు రైతులు తెలిపారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత కూసుమంచి తహసీల్దార్ సురేష్ కుమార్ అధికారులు తదితరులు ఉన్నారు.

# పంటల బీమా షురూ

**వానాకాలం నుండే రైతులకు ఉచిత పంట బీమా పథకం అమలు**

**ఉచిత పంట బీమా పథకం పై నల్గొండ కలెక్టరేట్లో అధికారులకు అవగాహన సదస్సు**




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పంట బీమా పథకం పై అవగాహన సదస్సు జరిగింది. రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రైతులకు భరోసా కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా ఈ వానకాలం పంట నుండే రైతులకు ఉచిత పంట బీమా పథకాన్ని అమలు చేయాలని, ఆ అమలకు సంబంధించిన విషయాలపై ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. నల్గొండ జిల్లాలో వానాకాలంలో వరి, పత్తి, టమాట, కందులు పంటలకు... ఏసంగి లో వరి, వేరుశనగ పంటలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఉచిత పంట బీమా పథకం వర్తిస్తుంది. దీనికోసం రైతులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తాము వేసిన పంటలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకున్న పంటకు మాత్రమే ఇది వర్తిస్తుంది. రైతు ఒక పంట పండించి మరో పంట నమోదు చేసుకుంటే ఇది వర్తించదు. దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినా, అడవి జంతువుల వల్ల పంట నష్టం జరిగినా ఈ బీమా వర్తిస్తుంది. ఉచిత పంట బీమా విధి విధానాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అవలంబించాల్సిన విషయాలపై ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనరేట్ హైదరాబాద్ కి చెందిన డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ బాబు, నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, ట్రైనర్ సుమన్ తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

